ప్రజాశక్తి

గురువారం 3 జులై 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

లాంఛనంగా ఇంటింటికీ ..

- తొలి రోజున పండుగలా కార్యక్రమం
- కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

సుపరిపాలనలో తొలిఅగుడు పేరుతో పాలకపక్ష ఎమ్మెల్యేలు ఇంటింటికీ వెళ్లే కార్యక్రమం బుధవారం లాంఛనంగా మొదలైంది. తొలిరోజున పండుగలా చేశారు. ఎంపిక చేసుకున్న గ్రామాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కూటమి పార్టీల నేతలూ కలిశారు. గుడుల్లో టెంకాయలు కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామాల్లోకి ర్యాలీగా వెళ్లారు. కనిపించిన వాళ్లకు కరపత్రాలు అందజేశారు. తొలిఏడాదిలో ఏం చేశామనేదానిపై ముద్రించిన కరపత్రాలను మంత్రులు, ఎమ్మెల్యేలు ప్రజలకు అందజేశారు. పాలన ఎలా ఉందని, మీ సమస్యలు ఏమిటనే కోణంలో లోతుల్లోకి తొలిరోజున ఎక్కడా వెళ్ళలేదు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ బల్లికురవ గ్రామంలో పర్యటించారు. మంత్రి డోలావీరాంజనేయస్వామి కొండపి మండలం గోగినేనిపాలెంలో పర్యటించారు.గ్రామాల్లో తొలిరోజున పార్టీ నేతలూ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగానే తీసుకున్నారు. వృద్ధులను, మహిళలను పలుకరించారు. ఒంగోలులో ఎమ్మెల్యే జనార్ధన్‌రావు గోపాల్‌నగర్‌లో కార్యక్రమాన్ని

స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

ప్రారంభించారు. ఏడాదిలో ఎన్నికోట్లతో పనులు చేపట్టామనేది ముందురోజే ఆయన వెల్లడించారు. ఇక హామీలన్నీ అమలు చేస్తామని చెబుతున్నారు. ఇప్పటి వరకూ తల్లికి వందనం, ఎన్‌టిఆర్ భరోసా,దీపంపథకం, అన్నా క్యాంటీన్ల ప్రారంభం, యువతకు ఉపాధి కింద డిఎస్‌సి ప్రకటన వంటివి కరపత్రంలో ముద్రించారు.ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేస్తామని చెప్పారు. ఏడాదిలో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలను వెల్లడించారు. ఇంటింటికీ తిరిగి కరపత్రాలు అందజేస్తూ ముందుకు సాగారు. సామాన్యులు అక్కడక్కడా తమ సమస్యలను మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకుపోయారు.ఎక్కడా నిరసనలు రాకుండా పోలీసులూ అప్రమత్తంగా ఉన్నారు. గ్రామాల్లో ముందుగానే తిరిగి వాటిపై దృష్టిసారించారు. వైసిపి నేతలు సమస్యలు, మేనిఫెస్టోపై నిలదీయాలని పిలుపునివ్వడంతో ఆదిశగా ఏమైనా ఉంటాయా? అనే భావనలో ముందు జాగత్తలూ తీసుకున్నారు. తొలిరోజున ఇంటింటికీ కార్యక్రమం మొత్తానికి ప్రశాంతంగా ముగిసింది.

స్థానికులతో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

విశాల మద్దుతుతో..

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9న నిర్వహిస్తున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేసేందుకు విశాల మద్దతును కూడ గట్టాలని శాసనమండలి మాజీ సభ్యులు కెఎస్. లక్ష్మణరావు పిలుపునిచ్చారు. స్థానిక యుటిఎఫ్ భవన్‌లో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక,పెన్షనర్ల, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు బుధవారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఎల్ఐసి యూనియన్ నాయకులు పారా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ

మాట్లాడుతున్న కెఎస్. లక్ష్మణరావు

సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో ప్రభుత్వ రంగం దేశాభివృద్ధికి పునాదిగా సాగిందన్నారు. ప్రభుత్వ రంగం ద్వారా ప్రజలకు కావాల్సిన పునాదిని ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. 1970లో ఒక్క హైదరాబాద్ నగరంలోనే 50 రకాల ప్రభుత్వ పరిశ్రమలు ఏర్పడినట్లు గుర్తు చేశారు. 1990 ఆర్థిక సంస్కరణల అమలులో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వాలు ప్రైవేటీకరణ చేసినట్లు ఆరోపించారు. ఆంధ్రుల హక్కు విశాఖ హక్కు పేరుతో ▶ 2లో

తీరంలో మారనున్న రూపు రేఖలు

- పర్యాటక రంగ అభివృద్ధికి

రూ .785 కోట్లతో ఒప్పందాలు

- జిల్లాకు రానున్న వాటర్‌స్పోర్ట్స్,

ప్రాజెక్టు,స్టూడియో,రిసార్ట్సులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా పరిధిలో 103 కిలోమీటర్ల మేర ఉన్న సముద్రతీరం వెంట రానున్న రోజుల్లో వాటర్‌స్పోర్ట్స్ ప్రాజెక్టు, స్టూడియో ,రిసార్టులు, స్టార్ హోటళ్లు రానున్నాయి. ఈమేరకు పలు సంస్థలు పర్యాటక రంగంలో రూ.785 కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. పర్యాటకాభివృద్ధి సంస్థతో ఒప్పందాలు చేసుకున్నారు. సీ వండర్ వరల్డ్ సంస్థ బాపట్ల సముద్రతీరంలో రూ.260 కోట్లతో హోటల్ నిర్మించనుంది. తద్వారా 700 మందికి ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు. రూ.200 కోట్లతో తామరబ్రండ్ సంస్థ బాపట్ల వద్ద హోటల్ నిర్మించనుంది,దీని ద్వారా 600 మందికి ఉపాది లభించనుంది. రూ. 108 కోట్లతో ఆర్నా కోస్టల్ రిసార్ట్స్ ఎల్ఎల్‌పి సంస్థ ప్రీమియర్ రిసార్ట్స్ అండ్ స్టూడియోను నిర్మించనుంది.దీని ద్వారా 250 మందికి ఉపాధి లభిస్తుందని భావిస్తున్నారు. కేతన ఎటర్నల్ ప్రాజెక్టు ద్వారా బాపట్ల సూర్యలంక వద్ద రూ.80 కోట్లతో బీచ్ రిసార్టు నిర్మించనున్నారు. తద్వారా 300 మందికి ఉపాధి లభించనుంది. ఇండో యుఎస్ హాస్పిటాలిటీస్ సంస్థ రూ.70 కోట్లతో చీరాల రామాపురం వద్ద వాటర్‌స్పోర్ట్స్ ప్రాజెక్టును నిర్మించేందుకు ముందుకొచ్చింది. అక్షయ హోటల్స్ అండ్ రిసార్ట్సు వారు బాపట్లలో రూ.67 కోట్లతో రిసార్ట్ నిర్మించేందుకు ముందుకొచ్చారు.యోగా గురు రాందేవ్ బాబాకు చెందిన పతంజలి సంస్థ సూర్యలంకలో అంతర్జాతీయ స్థాయిలో వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఇవన్ని రానున్న కాలంలో కార్యరూపం దాల్చితే జిల్లా లోని సూర్యలంక, రామాపురం బీచ్‌లు దేశంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా రూపుదిద్దుకోనున్నాయి. జిలాల్లో బాపట్ల సూర్యలంక, చీరాల వాడరేవు, రామాపురం, పొట్టిసుబ్బయ్య పాలెం, మోటుపల్లి బీచ్‌లు ఉన్నాయి.ఈ ప్రాంతాల్లో బీచ్ వెంట రీసార్టులు అత్యధికంగా వచ్చాయి. శని,ఆదివారాలు,ఇతరసెలవు రోజులు, వేసవికాలంలో హైదరాబాద్‌తో పాటు ఇతర జిల్లాల నుంచి ఏటా లక్షల సంఖ్యలో పర్యాటకులు ఇక్కడి సముద్రతీరానికి వస్తుంటారు. రాష్టంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జిల్లాలో ఉన్న తీరప్రాంతాన్ని దృష్టిలో పెట్టుకుని పర్యాటకరంగ అభివృద్ధి ద్వారా రానున్న కాలంలో జిల్లా ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచే ప్రణాళికలు సిద్ధం చేసింది. పర్యాటక రంగ అభివృద్ధిలో భాగంగా సూర్యలంక, రామాపురం బీచ్‌లను బ్లూప్లాగ్ బీచ్‌లుగా తీర్చిదిద్దే చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా వాటర్‌స్పోర్ట్సు, అమ్యూజ్‌మెంట్ పార్కు, బోట్ షికారు,సూర్యలంక, దిండి, నిజాంపట్నంల్లో ఎకో టూరిజం కాటేజ్‌లు,మడ అడవుల అభివృద్ధి తదితర పనులు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ వెంకటమురళి ప్రణాళికలు రూపొందించారు. జిల్లా లోని బీచ్‌ల అభివృద్ధిలో భాగంగా బాపట్ల సూర్యలంక నుంచి వాడరేవు వరకూ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. చీరాల వాడరేవు నుంచి రామాపురం

▶ 2లో

నల్లబర్లీ పొగాకు కొనుగోలును

వేగవంతం చేయాలి

- కొనుగోలు సమాచారాన్ని

రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు రమాదేవి

ప్రజాశక్తి-పర్చూరు

నల్లబర్లీ పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి తెలిపారు. పొగాకు అమ్ముకునే రైతులకు మార్కెఫెడ్ కొనుగోలు కేంద్రాల నుంచి సరైన సమాచారం లేక ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. పర్చూరు ఎఎంసిలో మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని రైతు సంఘం నాయకులతో కలిసి రమాదేవి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొగాకు కొనుగోలు విషయం గురించి దుద్దుకూరుకు చెందిన ఓ రైతుకు సరైన

పొగాకు రైతులతో మాట్లాడుతున్న రమాదేవి

సమాచారం లేక పోవడంతో ఆయన ట్రాక్టర్‌పై పొగాకు బేళ్లను కొనుగోలు కేంద్రా నికి తీసుక ొచ్చినట్లు తెలిపారు. అక్కడ పొగాకు కొనుగోలు చేయ కపోవడంతో రైతు ఇబ్బం దులకు గురైనట్లు తెలిపారు. ఈ విషయం గురించి ఫోన్లో మాట్లాడటానికి ప్రయత్నిస్తే అధికారులు అందుబాటులో లేరని విమర్శించారు. ప్రతిరోజూ ఎక్కువ మొత్తంలో పొగాకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ముందుగా చిన్న, సన్న కారు రైతులకు సంబంధించిన పొగాకును కొనుగోలు చేయాలన్నారు. ఎక్కువ మొత్తంలో సాగు చేసిన రైతుల పొగాకునే ముందుగా కొంటున్నారనే విమర్శలు వస్తున్నట్లు తెలిపారు. నిరాస్యరాసులైన రైతులు తమ ఫోన్‌ను వచ్చే మెసేజ్ చూసుకోవడంలో ఇబ్బం దులు పడుతు ▶ 2లో

విశాల మద్దతుతో

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

32 మంది ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కున సైతం ప్రైవేటీకరించేందుకు కేంద్రం యోచిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో అధికారపక్షంలోని టిడిపి, జనసేన, ప్రతిపక్షంలోని వైసిపి ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తామని ప్రకటించడం లేదని విమర్శించారు. విశాఖఉక్కు పరిరక్షణకు అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలవల్ల కనీస వేతనం పనిగంటలు గ్రాట్యూటీ వంటి ప్రయోజనాలు సాధించుకోగా. ఆ చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను అమలుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతుందన్నారు. లేబర్ కోడ్స్ అమలు చేస్తే ఉద్యోగులు కార్మికుల భవిష్యత్తు అంధకారం కానుందని పేర్కొన్నారు. లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షక విశాల మద్దత్తు కూడగట్టి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఏడవ వేతన సంఘం సిఫార్సుల మేరకు కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ప్రకారం సమాన పనికి సమాన వేతనం అందించాలన్న నిబంధనను కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌ను రద్దు చేయాలన్నారు. జగన్ ప్రభుత్వం ప్రతిపాదించిన జిపిఎస్, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన యుపిఎస్ స్థానంలో ఒపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి ఎన్నికల హామీ మేరకు 12వ పిఆర్‌సి కమిటీని నియమించాలన్నారు. 11వ పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మిర్చి,పొగాకు, శనగ లాంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలలన్నారు. రైతు బాగుంటేనే దేశం అభివద్ధి చెందుతుందన్నారు. బిజెపి యేతర రాష్ట్రాల్లో ఫెడరలిజాన్ని దెబ్బతీస్తూ కేంద్రం చేస్తున్న చర్యలను ఆయన తప్పు పట్టారు. మతం పేరుతో, ప్రాంతాల పేరుతో విద్వేషాలు రెచ్చ గొడుతుందని దుయ్య బట్టారు. రాష్ట్రంలో మూడు ప్రాంతీయ పార్టీలు బిజెపికి అనుకూలంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. బిల్లుల ఆమోదం విషయంలో తమిళనాడు గవర్నర్ చర్యలను సుప్రీం కోర్ట్ తప్పుపట్టిన వైనాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సదస్సులో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు జివి.కొండారెడ్డి, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎవి. పుల్లారావు, మెడికల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లూరు వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకుడు బాబూరావు, సిఐటియు నగర అధ్యక్షుడు టి.మహేష్ పాల్గొన్నారు.

నల్లబర్లీ పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

న్నట్లు తెలిపారు. ఏ రోజు ఏ రైతు పొగాకు కొనుగోలు చేస్తారో ఆవివరాలను ముందుగానే ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో సమాచారం అందుబాటులో ఉంచాలన్నారు. వ్యవసాయ సిబ్బంది ఎప్పటికప్పుడు రైతులకు ఆ వివరాలు తెలియ జేయాలన్నారు. పొగాకును క్వింటా రూ.6,000, రూ 9000, రూ.12000 చొప్పున గ్రేడుల ప్రకారం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. నిర్ణయించిన ప్రకారం క్వింటా రూ.12 వేలకు కొనుగోలు చేయడం లేదని తెలిపారు. వివిధ కారణాలు చూపి ఎక్కువ బేళ్లను రూ.6000 వంతున కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. గత సంవత్సరం లోగ్రేడ్ పొగాకు కూడా అధిక ధర పలికిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పొగాకు కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని చెప్పారు. ప్రైవేట్ కంపెనీలు ఏ రోజున ఎంత మొత్తంలో రైతులు వద్ద నుండి పొగాకు కొన్నారో రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు, సిపిఎం నాయకులు ఎం. డేవిడ్, కె. శ్రీనివాసరావు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

తీరంలో మారనున్న రూపురేఖలు

(మొదటిపేజీ తరువాయి)

వరకూ ఉన్న రోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించనున్నారు. నిజాంపట్నం దిండి వద్ద ఆక్వా పార్కును నిర్మించనున్నారు. జిల్లాలో చారిత్రాత్మక ప్రసిద్ధి పొందిన కాకతీయుల నాటి, చోళుల నాటి దేవస్థానాలు వారసత్వ సంపదగా ఉన్నాయి. చారిత్రాత్మకమైన దేవస్థానాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దనున్నారు. చిన్నగంజాం మండలం మోటుపల్లి వద్ద కాకతీయుల కాలం నాటి రేవు ఉంది. అప్పట్లో ఇక్కడ నుంచే విదేశాలకు ఎగుమతులు, దిగుమతులు జరిగాయి. వీటన్నింటిని అనుసంధానిస్తూ టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు.

సోమేపల్లిలో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి-త్రిపురాంతకం

మండలంలోని సోమేపల్లి గ్రామంలో వ్యవసాయాధికారి సంఘమేశ్వరరెడ్డి అధ్యక్షతన బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించిన ఆయన మాట్లాడుతూ భూసార పరీక్షలు, కౌలు రైతు కార్డుల గురించి వివరించారు.

CHANGE OF NAME

I, **NAYANALA MADHAVI** (Old Name), W/o. **NYNALA NAGANJANEYULU**, Resident of D.No.31-630/1, Vasavi Nagar, Addanki Town, Addanki Mandal, Bapatla District , Andhra Pradesh-523201. have changed my name from **NAYANALA MADHAVI to NYNALA MADHAVI** as per affidavit dated 01-07-2025 before public Notary, Addanki

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

M.V.O.P.No.213/2019

బిట్వీన్:
బోట్లగుంట బాల కోటమ్మ వగైరా ....పిటీషనర్లు
మరియు
షేక్ జానీ బాషా వగైరాలు ....రెస్పాండెంట్లు

టు,
ఆర్-3: చిక్కాల అనిల్ కుమార్, నివాసం : డోర్ నెం.9-60-2,అమృతలూరు (గ్రామం & మండలం), గుంటూరు జిల్లా,(లారీ డ్రైవర్ నెం.AP 27 V6111)

పై నెంబరు O.P.ని పిటీషనర్లు యాక్సిడెంటుకు సంబంధించి నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 3వ రెస్పాండెంటు అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:09-07-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హజరై మీకు గల ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా తేది:09-07-2025

ఆర్.సంజీవరెడ్డి,
పిటీషనర్లు తరపు అడ్వకేట్,
గుంటూరు.

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి.

ప్రకాశం జిల్లా, పొదిలి మండలం,పొదిలి గ్రామ కాపురస్తులు, విశ్వనాథపురం డ్రైవర్స్ కాలనీ చెందిన యర్మారెడ్డి రాజశేఖర్ రెడ్డి తండ్రి రామిరెడ్డికి చెందిన ఒరిజినల్ రిజిస్టర్ దస్తావేజులు (ధ్రువ పత్రములు) పోయినవి. పొదిలి సబ్‌రిజిస్టర్ కార్యాల యంలో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ రిజిస్టర్ సేల్ డీడ్ నెంబర్: 814/1982, తేది:20-08-1982 గల ఈధ్రువ పత్రములు కలిగిన ధ్రువపత్రములు జిరాక్స్ కాపీ నిమిత్తం డ్రైవర్స్ కాలనీ నుండి మోటార్ సైకిల్‌పై వెళ్తూఉండగా మార్గమధ్యంలో పోయినవి. ఈ డాక్యుమెంట్స్ దొరికిన వారు ఈక్రింది చిరునామా కు తెలియజేయగలరు.

ఇట్లు
యర్మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి,
తండ్రి రామిరెడ్డి, డ్రైవర్స్ కాలనీ,
పొదిలి గ్రామం, పొదిలి మండలం,
ప్రకాశం జిల్లా.
Cell:9948691991

మహారాజశ్రీ DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

A.R.C. NO 07/2025

CCKR. Chits &Finance (P) LTD
Ongole (వాది తరపున Asst Manager,
Y Ramana Reddy) ..... వాది.
వర్సెస్
Gudapa Reddy Ramakrishna Reddy& 3 Others .... ప్రతివాదులు

దావా సమన్లు

To
Gudapa Reddy Ramakrishna Reddy,
S/O Mallikarjuna Reddy,
Senior assistant, Division office,
A.P.C.P.D.C.L,
Podili Road, Darsi (PO &MD)
Prakasam District.

పైనంబరు దావా యందు నీకు CHIT REGISTRAR గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున CHIT REGISTRAR గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు. కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 29-07-2025 నకు వాయిదా అయిఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30కి మీరు స్వయంగా వచ్చి CHIT REGISTRAR గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియజేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది : 29-07-2025

Order by
DEPUTY REGISTRAR OF CHITS ONGOLE

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, TENALI
O.S. No. 253/2023

State Bank of India, A.D.B. Branch, Morrispet, Tenali, Represented by its Branch Manager ... Plaintiff
Vs
V.M.K. Durga ... Defendant

To,
Defendant : V.M.K. Durga, D/o V.Venkateswara Rao, Hindu, aged about 26 years, Business, Prop. M/s Durga Laundry Services, R/o Door No. 523/5, Kuchipudi (Post), Amarthaluru Mandal, Bapatla District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను దావాసమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా దావా సమన్లు పంపమని ది. 17-7-2025కు వాయిదా వేసివున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేక మీ అడ్వకేటుగారి ద్వారా గానీ శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పై నెంబరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదాతేది : 17-7-2025

యలవర్తి కృష్ణజ్యోతి,
వాది తరపున న్యాయవాది,
తెనాలి. సెల్ : 9032563589

పొలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా మార్టూరు మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన వెంపరాల ఏడుకొండలు తండ్రి వెంకట సుబ్బయ్య కు చెందిన నాగరాజుపల్లి గ్రామరెవిన్యూ పరిధిలోని డాక్యుమెంట్ (1) 633/1987, (2)1316/2001, (3)1317/2001,(4)165/2001,(5)106/1997,(6)3176/2011,(7)516/1985,(8)209/1990 నంబర్లు గల పొలంఒరిజినల్ దస్తావేజులు మార్టూరు నుండి నాగరాజు పల్లికి బైక్‌పై వెళుతుండగా పోయినవి. దొరికిన వారు క్రిందిచిరునామాకి తెలుపగలరు.

వెంపరాల ఏడుకొండలు,
తండ్రి వెంకట సుబ్బయ్య,
నాగరాజుపల్లి, మార్టూరు మం.
బాపట్ల జిల్లా.
సెల్ : **99721 73105**

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No: 769/ 2023,
O.S. No:182/ 2023

అడుసుమల్లి సత్యవతి ... వాది
వర్సెస్
అడుసుమల్లి వెంకటేశ్వర్లు వగైరా ...ప్రతివాదులు

To,
D3/ R3.
అడుసుమల్లి వెంకట సుధాకర్ బాబు
తండ్రి వెంకటేశ్వర్లు, ముసలాయపల్లి గ్రామం,
H/O వెలిగండ్ల, కొనకనమిట్ల మండలం
ప్రకాశం జిల్లా.

నోటీసు

వాది పర్మినెంట్ ఇంజక్షన్ పరిహారము కోరి పై నెంబర్ దావా చేసి ఇంజక్షన్ నిమిత్తం ఐ.ఏ. నెంబర్: 769/2023 పిటిషన్ దాఖలు చేయగా పైరెండు వ్యాజ్యములో శ్రీకోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీకోర్టువారు పైరెండు వ్యాజ్యముల ను తే:14-07-2025నకు వాయిదా వేసిఉన్నారు. పై రెండు వ్యాజ్యములలో మీకు ఏమైనా అభ్యంతర ములు ఉన్న యెడల పైన తెలిపిన తేదీన ఉదయం గం. 10:30 ని.లకు మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని కోర్టు వారి ముందు హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీకోర్టువారు పై వ్యాజ్యములను మీ పరోక్షమున తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి
తేది : 02-07-2025
వాయిదా తేది : 14-07-2025 ఇట్లు

ఉడుముల లక్ష్మీరెడ్డి,B.A. B.L.
వాది తరపు అడ్వకేట్,
పొదిలి, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440202059

మహారాజశ్రీ గౌరవనీయులైన స్పెషల్ మేజిస్ట్రేట్ కోర్టు.
నంద్యాల
M.C.No. 25/2022

1.గడ్డం వసంత కుమారి భర్త ఐజాక్, 35 సం॥.
2.గడ్డం సాక్షి యవాంజల్ తండ్రి ఐజాక్ 9 సం॥.
3.గడ్డం సమీక్షా తండ్రి ఐజాక్ 8 సం॥.
4.గడ్డం మోక్షిత్ తండ్రి ఐజాక్ 6 సం॥.
పై అందరి అడ్రస్: 28/1052-7A, దేవానగర్, నంద్యాల టౌన్ & జిల్లా.

V/S

గడ్డం ఐజాక్ తండ్రి G. మట్టయ్య,
వయసు 30 సం॥, ల్యాబ్ టెక్నిషన్,
టంగుటూరు టౌన్, ఒంగోలు జిల్లా.
Permanent resident of marrikuntapalli village P.C.Palli mandal Ongole dist.

రెస్పాండంట్ కు నోటీసు

పై కోర్టులో పిటిషనర్స్ నీపైన మెయింటెనెన్స్ కొరకు పిటిషన్ వేసి ఉన్నారు సదరు పిటీషన్ లో నీ వాయిదా నిమిత్తం కోర్టు వారి ఉత్తర్వులు మేరకు 10-07-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరుగాని మీ తరఫు వకీలు గాని హాజరై మీ ఆక్షేపనులు తెలుపుకొనవలెను లేని అంతట లేడల మీయందు పరోక్షంగా తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

(కోర్టు వారి ఉత్తురుల మేరకు)

వాయిదా తేదీ. 10-7-2025

ఇట్లు
మీద్దె రామకృష్ణయ్య,
పిటిషనర్ పరం అడ్వకేట్, నంద్యాల.

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE: KURNOOL AT NANDYAL
M.V.O.P 359/2015

Velpula Kashamma. ...Petitioner
V/s
Patan Mahaboob Sharif and 6 others
...రెస్పాండెంట్స్

Notice to Respondent No: 5 and 7

Respondent No:5
Velpula Venkata Siva Rami Reddy, S/o Bala Chenna Reddy, aged about 32 years, Hindu, Thimmapuram Village, Giddaluru Mandal, Prakasham District.

Respondent No: 7
Velupula Venkata Rami Reddy, S/o Bala Chenna Reddy, aged about 26 years, Hindu, Thimmapuram Village, Giddaluru Mandal, Prakasham District.

పైన కనబర్చిన అర్జీ దారురాలు యాక్సిడెంట్లో తన భర్త చనిపోయినందున నష్ట పరిహారము కోరి పై కోర్చు నందు పై నంబరు కేసును దాఖలు చేసియున్నది. పై నంబరు కేసునందు 5 & 7 రెస్పాడెంట్స్ అయిన మీకు ఏమైన ఆక్షేపణలున్న యెడల పై కోర్టు నందు. 17-07-2025 తేదిన ఉ॥10:30 గంటలకు స్వయము గా గాని వకీలు ద్వారా గాని హాజరయి మీ అక్షేపణలు తెలుపుకొన వలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తురుల మేరకు)

వాయిదా తేదీ :17-07-2025

T. **మహమ్మద్ రఫీ,**
పిటిషనర్ తరుపు అడ్వకేట్, నంద్యాల

గ్రామ పంచాయతీ కార్యాలయం
గన్నవరం గ్రామము, యద్దనపూడి మండలం

ఆర్ఓసి నెంబర్ :04/2025 **టెండర్ ప్రకటన** **తేదీ :30-06-2025**

బాపట్ల జిల్లా, యద్దనపూడి మండలం, గన్నవరం గ్రామ పంచాయతిలో తేది 01-07-2025వ సంవత్సరం నుండి తేది: 30-06-2026 వ సంవత్సరం వరకు ఒక సంవత్సర కాలానికి పనిచేయుటకు గాను ఈ దిగువ తెల్పిన సిబ్బంది పనిచేయుటకు సీలు వేసిన టెండర్లను తేది: 05-07-2025 ఉదయం 11.00గం.ల వరకు ఈ దిగువ సంతకం దారు వద్దగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని గన్నవరం గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద స్వీకరించబడును. సదరు సీలు వేసిన టెండర్లను అదేరోజు అదే ప్రదేశములో ఉదయం గం.11.30 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరువబడును. ఆసక్తిగలవారు ఆయా ఐటమ్ కు ఎదురుగా చూపబడిన ధరావత్తు చెల్లించి టెండరులో పాల్గొనవచ్చును. ధరావత్తు చెల్లించని మరియు సకాలంలో రాని టెండర్లు స్వీకరించబడవు. ఏకారణం చూపకుండానే టెండర్లు వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పంచాయితీ కార్యదర్శికి అధికారం కలదు. మిగిలిన విషయాలు ఆఫీసు పనివేళలలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	సరఫరా వివరము	చెల్లించివలసిన ధరావత్తు మొత్తంరూ.
1	స్వీపర్ రోజువారి కూలీపై పనిచేయుటకు (2 స్వీపరు పోస్టులు). తేదీ :01-07-2025 వ సం నుండి 30-06-2026 సం.వరకు	రూ.200/-
2	ఎలక్ట్రిషియన్ రోజు వారి కూలీ పని చేయుటకు తేదీ :01-07-2025 వ సం నుండి 30-06-2026 సం.వరకు	రూ.100/-
3	టర్న్ కాక్ రోజువారి కూలీపై పనిచేయుటకు తేదీ :01-07-2025వ సం.నుండి 30-06-2026 సం వరకు	రూ.100/-

గమనిక :-1.పంచాయితీ నిధుల సమృధిగా ఉన్నప్పుడు మాత్రమే జీతాలు చెల్లింపులు చేయబడును.
2.టెండర్లకు సంబంధించిన ఏ విషయములోనైననూ ఏన్యాయ స్థానంలో ఫిర్యాదు చేయరాదు.
3.పంచాయితి కార్యాదర్శిగారిచే ఎప్పటికప్పుడు జారీ చేయబడు ఆదేశాలను టెండరుదారు తప్పక పాటించవలెను.

సం/- **పి.ప్రభాకరరావు,**
పంచాయతి కార్యదర్శి, గన్నవరం,
యద్దనపూడి మండలం, బాపట్ల జిల్లా.

మాట్లాడుతున్న బడుగు వెంకటేశ్వర్లు

పాఠశాలల విలీనంలో నిబంధనలు పాటించాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రక్రియలో అధికారులు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారం చేస్తున్నారని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ఆరోపించారు. రసీదుపురం స్కూల్‌లో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కూల్ కమిటీ తీర్మానం ఆమోదంతో ఒక కిలో మీటర్ లోపు నున్న స్కూళ్లకు విద్యార్థులు తక్కువ సంఖ్య ఉన్న స్కూళ్లను ఎక్కువ సంఖ్య ఉన్న స్కూల్లో విలీనానికి విద్యా కమిటీ చైర్మన్ ఆమోదంతో ప్రతిపాదన పంపాల్సి ఉందన్నారు. ఎక్కడా కూడా ఈ నిబంధనలు అమలు జరగలేదన్నారు. కేవలం పేదలకు చదువును దూరం చేయాలనే దురుద్దేశంతో ప్రైవేటు విద్యావ్యవస్థను ప్రోత్సహించాలనే ప్రభుత్వ ఆలోచనను ఇక్కడ అమలు చేశారని వివరించారు. మార్గమధ్యలో అనేక వాగులు వర్షాకాలంలో ప్రమాదకరంగా మారుతున్నాయన్నారు. ప్రభుత్వం విలీనంపై పునరాలోచించాలన్నారు. ఈ ధర్నాలో కోలా యేసు మాట్లాడుతూ కనీస మాట కూడా చెప్పకుండా మమ్ములను అధికారులు మోసం చేశారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు వీరి తల్లిదండ్రులు గ్రామస్థులు గుంటి యేసేపు, సుందర్రావు గుంటి సాల్మన్, గుంటి బోయేజు, పరిశిపోగారోణం గుంటి, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డితో చిట్యాల విజయభాస్కర్ రెడ్డి

వైసీపీ రాష్ట్ర ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు మండలం పేదగొల్లపల్లి గ్రామ నివాసి చిట్యాల విజయ భాస్కర్ రెడ్డిని వైసీపీ స్టేట్ ఐటి వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. చిట్యాల విజయ భాస్కర్ రెడ్డి గత పదహారేళ్లుగా వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ప్రయాణం చేస్తున్నారు. గీతం విశ్వవిద్యాలయం నుంచి కంప్యూటర్ సైన్స్‌లో గోల్డ్ మెడల్ సాధించిన విజయ భాస్కర్ రెడ్డి బెంగళూరులో వైఎస్సార్ ఇంటెలెక్చువల్ ఫోరం స్థాపించారు. ఈ ఫోరం ఆధ్వర్యంలో బెంగళూరు మరియు పూణే నగరాల్లో ఐటి ఉద్యోగులు మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారులతో పలు సమావేశాలు మరియు బహిరంగ సభలు నిర్వహించారు. ఇటీవల ఒక ట్రస్ట్ నెలకొల్పి పార్టీ నాయకుల సహకారంతో పలువురు బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందించారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు.

నకిలీ పత్రాలు సృష్టించిన

'రియల్' వ్యాపారులు అరెస్ట్

ప్రజాశక్తి -కనిగిరి

నకిలీ పత్రాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడిన కేసులో ఏడుగురిని అరెస్టు చేసినట్లు కనిగిరి డిఎస్‌పి పి. సాయి ఈశ్వర్ యశ్వంత్ హెచ్చరించారు. మరో ఏడుగురిని అరెస్టు చేయాల్సి ఉందన్నారు. కనిగిరి సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. కనిగిరి పట్టణంలోని శంఖవరం గ్రామ పరిధిలో సర్వే నెంబర్ 301, 302లో రూ.15 కోట్ల విలువైన 0.95 సెంట్ల భూమిని 14 మంది రియల్ వ్యాపారులు ఆక్రమించినట్లు తెలిపారు. ఆ భూమికి నకిలీ పత్రాలు సృష్టించి విక్రయించి లాభపడాలని పన్నాగం పన్నినట్లు డిఎస్‌పి తెలిపారు. స్థలం యజమాని పొలం రెడ్డి మాల కొండారెడ్డి రియల్ వ్యాపారుల కుట్రపై కనిగిరి పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎస్‌పి దామోదర్ ఆదేశాల మేరకు ఈ కేసు పై పోలీసు సిబ్బంది ప్రత్యేక దష్టి సారించినట్లు తెలిపారు. కనిగిరి సిఐ షేక్ ఖాజావలి ఆధ్వర్యంలో ఎస్ఐ టి. శ్రీరామ్, హనుమంతునిపాడు ఎస్ఐ మాధవరావు కేసు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. తహశీల్దారు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రికార్డులు పరిశీలించగా 14 మంది అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ అయినట్లు తెలిపారు. దీంతో నిందితులు వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లికి చెందిన గోన బర్నబాస్, అన్నపురెడ్డి కొండారెడ్డి, జుటికే దిల్వాన్, ముక్కు వెంకటేశ్వర్లు, ఇమ్మడి చెరువు గ్రామానికి చెందిన ముక్కు వెంకట శ్రీరాముల రెడ్డి, హనుమంతుని పాడు మండలం దొడ్డిచితలకు చెందిన సాని కొమ్ము బ్రహ్మరెడ్డి, సిఎస్‌పురం గ్రామానికి చెందిన బలభద్ర రవి అనే వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఫోర్జరీ చేసిన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన నిందితులను త్వరలో అరెస్టు చేయనున్నట్లు తెలిపారు. నకిలీ పత్రాల్లో భూ కబ్జాకు పాల్పడిన చేధించిన సిఐ షేక్ ఖాజావలి, ఎస్ఐలు శ్రీరామ్, మాధవరావును ఈ సందర్భంగా డిఎస్‌పి అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

సమ్మె నోటీసు అందజేత

ప్రజాశక్తి-కురిచేడు

ఈనెల తొమ్మిదో తేదీన జరగబోయే సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని దర్శి నియోజకవర్గ సిఐటియు నాయకులు తాండవ రంగారావు అన్నారు. ఆశా కార్యకర్తలు కురిచేడు వైద్యాధికారికి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో స్కీం వర్కర్స్, అంగన్వాడి, మధ్యాహ్న భోజనం, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికులు, ముఠా కార్మికులు, బిల్డింగ్ కార్మికులతో విస్తృత ప్రచార కరపత్రాలు జనరల్ బాడీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షులు పిచ్చయ్య, సిఐటియు రంగాల నాయకులు, ఎస్కే ఫాతిమా, పార్వతి, విజయరాణి, రంగమ్మ, అశోక్ జార్జ్, సాల్మన్ ఖాదర్బీ, నాగమణి మహబూబ్లా, ముంతాజ్ బేగం, కె.రామారావు, శ్రీనివాసరావు, ఫణీంద్ర కుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పొన్నలూరు: జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత సమ్మెను జయప్రదం చేయాలని అంగన్‌వాడీ యూనియన్ అధ్యక్షురాలు వై.సత్యవతి అన్నారు. బుధవారం పొన్నలూరులో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 9న సిఐటియు ఇతర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటేనపల్లి శ్రీనివాసులు, ఎంవి సుబ్బరామయ్య, పి.మధురవాణి, రాధా, గౌస్య, విజయా తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేస్తున్న దృశ్యం

పామూరు: కార్మికులకు ఉరితాడుగా తయారవుతున్న లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొమ్మలపాటి మాల్యాద్రి డిమాండ్ చేశారు. జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం విఆర్‌ఏలు, కార్మికులు తహశీల్దార వాసుదేవరావుకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ దేశంలో కార్మిక హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్లను రద్దయ్యేంతవరకు పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. దేశంలో సమాన పనికి సమాన వేతనం కార్మికులకు 18 వేల రూపాయలు ఇవ్వాలని, టెండర్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, కొండమ్మ, బీబీ, నారాయణమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు రూ.20 వేలు ఇవ్వాలి

సిఐటియు నాయకులు రాయళ్ళ మాలకొండయ్య

ప్రజాశక్తి-వెలిగండ్ల

ఆటోడ్రైవర్లకు వాహన మిత్ర పథకం కింద రూ.20 వేలు ఇవ్వాలని జిల్లా సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య అన్నారు. బుధవారం వెలిగండ్ల మండలం ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ రెండో మహాసభ తాతపూడి చెన్నారావు అధ్యక్షతన వెలిగండ్ల పోలేరమ్మ దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించారు. ఈ మహాసభకు జిల్లా సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య పాల్గొని మాట్లాడుతూ వెలిగండ్ల మండలంలో నాలుగు ప్రధాన ఏరియాలకు 70 ఆటోలు దాకా నడుస్తున్నాయని, వారికి ఎటువంటి జీవనోపాధి లేక ప్రైవేటు ఫైనాన్స్ కింద వడ్డీలకు తెచ్చుకొని ఆటోలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అనంతరం మహాసభలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు చెన్నారావు మాట్లాడుతూ ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాయళ్ళ మాలకొండయ్య, అధ్యక్షునిగా తాతపూడి చెన్నారావు, ప్రధాన కార్యదర్శిగా కసిరెడ్డి తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షునిగా అన్నె బోయిన వెంకటేశ్వర్లు (బాలాజీ)సహాయ కార్యదర్శిగా లింగాల సురేష్, కమిటీ సభ్యులుగా ఆవుల మంద గురువులు, షేక్ మస్తాన్ వలి, ఉప్పుటూరి కృష్ణ, నూనె వెంకటేశ్వర్లు, శెట్టి శ్రీరాములను ఎన్నుకున్నారు.

ఆటో వర్కర్లతోతో సిఐటియు నాయకులు రాయళ్ల మాలకొండయ్య

హైదరాబాదు పేలుడులో అర్ధవీడు వాసి మృతి

ప్రజాశక్తి-అర్ధవీడు

సునీల్ కుమార్ (ఫైల్)

హైదరాబాదు పటాన్ చెరువు పాశమైలారం కెమికల్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఆ ఘటనలో అర్ధవీడుకి చెందిన దాసరి నరసయ్య చిన్న కుమారుడైన సునీల్ కుమార్(25) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు హైదరాబాద్ చేరుకొని పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తన స్వగ్రామం అర్ధవీడుకు తీసుకొచ్చి బుధవారం అంత్యక్రియలు నిర్వహించారు. చేతికి అందివచ్చిన కొడుకు ఈ లోకం నుంచి వెళ్లిపోవడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగిపోయారు.

బడి ఆవరణలో గేదెలను కట్టేసిన దృశ్యం

పాఠశాలలో గేదెలు

ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండలంలోని చెన్నిపాడు పంచాయతీ పరిధిలో మంగినంపాడు ప్రాథమిక పాఠశాల గేదెలకు నిలయంగా మారింది. ఆ పాఠశాలలో సుమారు 13 మంది విద్యార్థులు, ఒక టీచర్ ఉన్నారు. పాఠశాలలో గ్రామస్తులు కొంతమంది గేదెలు, ట్రాక్టర్ సామాన్లు పాఠశాల ఆవరణంలో ఉంచుతున్నారు. ఇదేమని పాఠశాల కమిటీ చైర్మన్ పి.సుబ్బారావు అడిగితే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చుట్టుపక్కల ఇళ్లలోని వారు వాడుకునే నీరు పాఠశాలలోకి వదులుతున్నారు. గేదెలను ఉదయం 10 గంటల దాకా బడిలోనే కట్టేసి ఉంచుతున్నారు. ఉదయం విద్యార్థులకు ప్రతిజ్ఞ చేసేటప్పుడు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇకనైనా సంబంధించి పాఠశాలలో గేదెలు, ట్రాక్టర్ సామాన్లు లేకుండా చేయాలని కోరుతున్నారు.

వెంకటేశ్వర్లుకు నివాళులర్పిస్తున్న దామచర్ల సత్య

వెంకటేశ్వర్లుకు దామచర్ల సత్య నివాళి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం పెరిదేపి గ్రామానికి చెందిన చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన మార్టూరి బ్రహ్మయ్య, రాయపాటి వెంకట సుబ్బమ్మ కుటుంబాలను కూడా సత్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుండపనేని రామూర్తి నాయుడు, పోటు శ్రీను, గ్రామ నాయకులు చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, రావిపాటి వెంకటరావు, మార్టూరు రాజేష్, మార్టురు వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు పాల్గొనాన్నరు.

విద్యార్థులను వేధిస్తే చర్యలు : సిఐ

ప్రజాశక్తి-దర్శి : విద్యార్థులను వేదిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వై.రామారావు అన్నారు. బుధవారం కేజీబీవీలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యాలయాల్లో విద్యార్థులను, లౌంగికంగా శారీరకంగా వేధిస్తే జైలు శిక్ష తప్పవన్నారు. అదేవిధంగా మోటార్ సైకిల్‌పై వెళ్లేవాళ్లు కచ్చితంగా హెల్మెట్‌ను ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జెవివి డివిజన్ కార్యదర్శి పిచ్చయ్య

వ్యసనాలకు బానిసలు కావొద్దు

ప్రజాశక్తి - చీరాల

యువతే దేశ భవిష్యత్తని, అలాంటి యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులు కావద్దని, విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యం వైపు అడుగులు వేసి తల్లి, దండ్రులు, చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బండి బిక్షాల బాబు అన్నారు. కేరళలో జరుగు తున్న ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభల సందర్భంగా పట్టణం లోని శ్రీ మేధావి జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యం లో విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, విద్యార్థి యువతలో వస్తున్న ప్రమాదకరమైన ధోరణిలను వివరించారు. కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు, యుటిఎఫ్ నాయకులు జానీ భాష, ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి ఎన్ బాబురావు పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - కొల్లూరు

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, బొనిగల సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద బుధవారం ధర్నా నిర్వహించారు. తహశీల్దారు బి వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75ఏళ్లు గడిచిన నేటికీ పెద్దలకు వేల ఎకరాలు కట్టబెడుతూ పేదలకు కనీసం నివసించడానికి సెంటు భూమి ఇవ్వని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినప్పటికీ ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని, ఒకే ఇంట్లో మూడు కుటుంబాలు కాపురం ఉంటూ బతుకు జీవనం సాగిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో హడావుడిగా కొంత మందికి ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. స్థానిక జగనన్న కాలనీలో కొంతమందికి ఇళ్ల పట్టాలు ఇచ్చినప్పటికీ ఆ ఇళ్ల స్థలాలు ఎక్కడ ఇచ్చారో వారికి ఇప్పటికీ తెలియదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మణి, రత్నకుమార్, శ్రీనివాస్, ఏసోబు పాల్గొన్నారు.

అద్దంకి వాసి జయంత్ ప్రతిభ

ప్రజాశక్తి - అద్దంకి

పొన్నూరి జయంత్

డేటా విజువలైజేషన్లో జాతీయ స్థాయి పోటీల్లో అద్దంకి వాసి పొన్న లూరి జెయంత్ 6వ స్థానం సాధిం చాడు. గుంటూరు ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజనీరింగ్ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న జయంత్ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రాజెక్టులో ర్యాంకు సాధించారు. పోటీలో జాతీయ స్థాయిలో మూడు లక్షల మందిపైగా విద్యార్థులు పాల్గొన్నారు, ఈ పోటీల్లో జాతీయ స్థాయిలో మొదటి 30మందిలో పట్టణ వాసి 6వ స్థానంలో నిలవడం గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. ప్రభుత్వ ధృవీకరణ పత్రంతోపాటు రూ.20వేల నగదు ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. 10వ తరగతి వరకు భవిష్య స్కూల్, ఇంటర్ విశ్వభారతి కాలేజీలో చదువుకున్నారు. ర్యాంకు సాధించిన విద్యార్థిని ఆయా విద్యాసంస్థల యజమానులతోపాటు పలువురు ప్రముఖులు అభినందించారు.

దేశవ్యాప్త బంద్‌ను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

ప్రజాశక్తి - పంగులూరు

మాట్లాడుతున్న సిహెచ్.గంగయ్య

ఈనెల 9న దేశ వ్యాప్తంగా జరిగే కార్మిక, కర్షక బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య కోరారు. స్థానికంగా బుధవారం జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మిక చట్టాలను ప్రభుత్వం రద్దు చేసిందని, 10 గంటల పని విధానాన్ని తీసుకువ చ్చిందని అన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు కదులుతున్నారని చెప్పారు. పెద్ద సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు ఆరోజు వేతనాన్ని కూడా మానుకొని సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. అంగన్వాడీలు, ఆశాలు, అనేక రకరకాల అసంఘటిత కార్మికులు సమ్మెలో పాల్గొనేందుకు సిద్ధం అవుతున్నారని చెప్పారు. వీరికి మద్దతుగా దేశ ప్రజలంతా సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. రైతు సంఘాల పోరాటంతో రద్దు చేసిన నల్ల చట్టాలను మోడీ మళ్లీ దొడ్డి దాటిన తీసుకొస్తున్నాడని అన్నారు. వాటిని అమలు చేసే చట్టాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా రైతాంగం కదులుతున్నారని అన్నారు. రైతుల పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్ట బద్ధత చేయాలని అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్‌పై అమెరికాతో సంతకం చేసుకునేందుకు భారతదేశం సిద్ధమవుతుందని, ఇది ఎంతో ఇబ్బంది, తీవ్ర నష్టం వస్తుందని అన్నారు. రైతులు పండించిన పంటలు అమ్ముకోలేక దివాలా తీసి, ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని చెప్పారు. అమెరికాలో 2.6 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉండగా మనదేశంలో 50శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారని అన్నారు. ఈ అగ్రిమెంట్‌పై సంతకం చేస్తే 50 శాతం ప్రజల జీవనం అస్తవ్యస్తం అవుతుందని చెప్పారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాయిని వినోద్ బాబు, సిపిఎం నాయకులు మానం హరిబాబు, పూసపాటి సుబ్బరాజు, నాయపాము ప్రభాకర్, పి ఏలియా పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

నిరసన వ్యక్తం చేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులు

ప్రజాశక్తి - రేపల్లె

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు గత 17 రోజుల సమ్మె ఒప్పందాలు అమలు చేయాలని కోరుతూ ఒంటి కాలుమీద నిలబడి బుధవారం నిరసన తెలిపారు. ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటి యు) కోశాధికారి కె రాఘవేంద్రరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల ఆందోళనలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఒంటి కాలుపై నిలబడి నిరసన ఆందోళన చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో 17 రోజుల సమ్మె ఒప్పందాలు అమలు చేస్తుందని, వేతనాలు పెరుగుతాయని ఆశతో ఎదురు చూశామని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్ రవిబాబు, యువరాజు, శివ, రవి, శ్రీను, గీత, అనూష, సిఐటియు నాయకులు డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అద్దంకి : డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేశారు. సిఐటియు నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్మికు నాయకులతో ఉమ్మడి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 4న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పి ఆదం, జి భీష్మ, ఉసురుపాటి సామ్యేలు, కె జాన్, మారుతి, మార్కు, రవి పాల్గొన్నారు.

కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన

స్థిరాస్తి వ్యాపారులు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - బాపట్ల

ప్రస్తుతం అమలులో ఉన్న ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా స్థిరాస్తి వ్యాపారులు వెంచర్లు వేసుకోవా లని శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచించా రు. భావపురి రియల్ ఎస్టేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏజెంట్ల సంఘం అధ్యక్షుడు తోట కృష్ణ (బొట్టు కృష్ణ) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్జీఒ హోంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు ఐడి కార్డులు, రూ.15 లక్షల భీమా బాండ్లు పంపిణీ కార్యక్రమంలో నరేంద్ర వర్మ పాల్గొన్నా రు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్లలో రియల్ ఎస్టేట్ రంగం కొంతమేర వెనకబడి ఉంది. దాన్ని అభివృద్ధి చేసే దిశగా తమ వంతు కృషి చేస్తానని నరేంద్ర వర్మ అన్నారు. పూర్తిస్థాయి నిబంధన లకు అనుగుణంగానే స్థిరాస్తి వ్యాపారులు తమ వ్యాపా రాలు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భం



ఏజెంట్లకు భీమా బాండ్ అందిస్తున్న నరేంద్ర వర్మ

గా ప్రీమియం చెల్లించిన రియల్ ఎస్టేట్ ఏజెంట్లకు భీమా బాండ్లు, గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసామిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షుడు వడ్లమూడి వెంకటేశ్వర్లు, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులు యూనిఫాం ధరించాలి : ఎంఇఒ

ప్రజాశక్తి - నిజాంపట్నం

ప్రతి విద్యార్థి జులై 5 నాటికి యూనిఫాం ధరించి పాఠశాలకు రావాలని ఎంఇఒ ఆర్ శోభచంద్ తెలిపా రు. మండల కేంద్రం ఎక్స్ సర్వీస్ మెన్ కాలనీ పాఠశా లను ఆయన బుధవారం తనిఖీ చేశారు. విద్యార్థులు అందరూ యూనిఫాంలో పాఠశాలకు హాజరు కావటం సంతృప్తిని వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను అభినం దించారు. కార్యక్రమంలో ఎంఇఒ2 జి శేషు గోపాలం,

మాట్లాడుతున్న ఎంఇఒ ఆర్ శోభచంద్

హెచ్ఎం చుక్కా బాపయ్య, షేక్ ఆరిఫున్నిస ఉన్నారు.

మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

వైసిపి పాలనలో వ్యవస్థలు నాశనం

ప్రజాశక్తి - అద్దంకి

రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్న ఐదేళ్లు వ్యవస్థలను సర్వనాశనం చేశారని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవ సభలో ఆయన మాట్లాడారు. మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ వరగాని పద్మావతి, వైస్‌ఛైర్మన్ ధర్మవరపు నాగేశ్వరరావు, ఇతర పాలకవర్గ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం 2014లో ఏర్పడిన అద్దంకి మార్కెటింగ్ కమిటి పని తీరును ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ ఉత్పత్తులు అమ్ముకునేలా రైతులకు సౌకర్యాలు కల్పించిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 220పైగా మార్కెట్ కమిటీలు ఉంటే రైతులు పండించిన కూరగాయలు, పంటను దళారుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్ముకునే సౌకర్యం కల్పించామని అన్నారు. నేడు కొత్తగా కొలువు తీరిన కమిటీ రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల పనిముట్లను, వ్యవసాయ పరికరాలను, డ్రిప్ సిస్టంను అందించలేదని ఆరోపించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తుందని తెలిపారు. మండలానికి రెండు డ్రోన్లను కేటాయించినట్లు తెలిపారు. కొరిశపాడు మండలం పి గుడిపాడులో ఉద్యానవన పంటలను మంత్రి నారా లోకేశ్ పరిశీలించినట్లు తెలిపారు.

నూతన కార్యవర్గ సభ్యులు

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - పర్చూరు

మండలలోని వివిధ పంచాయతీల కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గం స్థానిక ఎంఆర్సి సమావేశం హాల్లో బుధవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షునిగా ఎ మస్తానరావు, ఉపాధ్యక్షునిగా పి వెంకటేశ్వరరావు, బి హరి ప్రసాద్, కె సత్యనారాయణను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వి అనిల్ కుమార్, సహాయ కార్యదర్శులుగా పి పినాకపాణి, పి రాజయ్య, కె అనూష, పి పున్నారావు, కోశాది కారిగా కె లక్ష్మి నరసయ్య ఎన్నికైనట్లు తెలపారు. ఎన్నిక ప్రక్రియను సీనియర్ పంచాయతీ కార్యదర్శి కోసన సత్యనారాయణ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భం గా నూతన అధ్యక్షుడు మస్తానరావు మాట్లాడుతూ పంచా యతీ కార్యదర్శుల సమస్యలపై కార్యా చరణ పరిణాళికను తయారు చేస్తున్నట్లు తెలిపారు.

రైతులకు డ్రోన్లను అందజేస్తున్న అధికారులు

రైతులకు డ్రోన్లు మంజూరు

ప్రజాశక్తి - అద్దంకి

కిసాన్ డ్రోన్ గ్రూపులకు రాయితీ విడుదలైనట్లు ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలో మొదటి విడతలో మూడు డ్రోన్లు మంజూరు కాగా రెండు డ్రోన్లు సరఫరా చేశారని, డ్రోన్లు సరఫరా చేసిన నాలుగు రోజుల్లోనే ప్రభుత్వం డ్రోన్ గ్రూపులకు రాయితీ ఒక్కొక్క గ్రూపునకు రూ.7.84 లక్షలు బ్యాంకు ఖాతాలో జమచేశారని తెలిపారు. ఇంత త్వరగా విడుదల చేయడంతో కిసాన్ డ్రోన్ గ్రూప్ సభ్యులు గూడాల పెద్దిరెడ్డి, కోట హరిబాబు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో

అభివృద్ధి శూన్యం : సిపిఎం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రచార ఆర్భాటం తప్ప ఒంగోలు నగరంలో మౌలిక సమస్యలు పరిష్కారానికి చేపట్టిన చర్యలు శూన్యమని సిపిఎం నగర కమిటీ ఆరోపించింది.కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ఏం సాధించారని సంబరాలు చేసుకుంటున్నారో ప్రజలకు చెప్పాలని సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు బుధవారం విమర్శించారు. రొటీన్‌గా ఇచ్చే పెన్షన్లు, తల్లికి వందనం (స్కాలర్‌షిప్) లాంటి సంక్షేమ కార్యక్రమాలు అభివద్ధా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఒంగోలు నగర అభివృద్ధి కోసం ఇచ్చిన హామీల్లో ఎమ్మెల్యే దామచర్ల ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. ప్రచార ఆర్భాటం తప్ప నిధులు రాబట్టడంలో ఎమ్మెల్యే వైఫల్యం చెందారని ఆరోపించారు. కేంద్ర అమత పథకం ద్వారా వచ్చిన నిధులు తప్ప ప్రత్యేకించి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గ్రాంట్లు తెచ్చిన పరిస్థితి లేదన్నారు.కనీసం నగర ప్రజలు తాగేందుకు మంచి నీరు సరఫరా చేసే పరిస్థితి లేకుంటే సంబరాలు చేసుకోవడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తాము అధికారంలోకి వస్తే ప్రతిరోజు రక్షిత మంచినీళ్లు ఇస్తామని హామీ ఇచ్చారని, అధికారం చేపట్టి ఏడాది పూర్తైన కనీసం మూడు రోజులకు ఒకసారి కూడా తాగునీరు సక్రమంగా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని దుయ్యబట్టారు .ఏ రోజు నీళ్లు ఇస్తారో, ఏ టైమ్ లో ఇస్తారో కూడా తెలియక నీటికోసం రాత్రివేళ జనం పడిగాపులు కాస్తున్నారన్నారు. కార్పొరేషన్ ఇచ్చే నీరు కూడా కలుషితమై దుర్వాసన వస్తుందన్నారు. దీంతో అంటువ్యాధులు ప్రభలుతున్నట్లు ఆరోపించారు. శాశ్వత మంచినీటి పథకానికి అవసరమైన రూ.450 కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం నుంచి రాబట్టలేక పోయారని విమర్శించారు. ఒంగోలు నగరంలో గత వైసిపి ప్రభుత్వం 10 డివిజన్లో 250 ఎకరాలు భూమి కొనుగోలు చేసి 20,800 మందిని లబ్ధిదారులుగా తేల్చి ఒక్కొక్కరికి సెంటు చొప్పున ఇంటి స్థలాల డాక్యుమెంట్లు అందజేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అందులో 13వేల మందిని అనార్హులుగా తేల్చిందన్నారు. అర్హులైనవారందరికీ రెండు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆ హామీ నేటికీ అమలు చేయకపోవడం విచారకరమన్నారు. టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తామన్న హామీ అటకెక్కినట్లు ఆరోపించారు. పోతురాజు కాలవ ఆధునీకరణ పనులు అర్ధంతరంగా ఆపేసారన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నిర్వహణ హామీలో అంగుళం కూడా ప్రగతి లేదన్నారు. కొద్దిపాటి వర్షానికే నీ ఎక్కడి నీరు అక్కడే నిలిచి నగరమంతా జలమయం అవుతుందన్నారు. పార్కులు నిర్వహణ లోపభూయిష్టంగా ఉందన్నారు. శ్మశాన వాటికల నిర్వహణ కూడా సక్రమంగా లేదన్నారు. నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని, దానిపై సరైన దష్టి లేదని పేర్కొన్నారు. నగరం సమగ్రంగా అభివద్ధి చెందాలంటే తక్షణమే రూ.1,000 కోట్ల నిధులు అవసరం అవుతాయని తెలిపారు. ఈ నిధులు రాబట్టేందుకు ఎమ్మెల్యే కషి చేయాలని సూచించారు. నగర సమగ్రాభివద్ధికి చిత్తశుద్ధి తో పనిచేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

'సర్దార్ పటేల్' జాతీయ ఐక్యతా అవార్డుకు ఆహ్వానం

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

భారత ప్రభుత్వం 2025వ సంవత్సరానికి సర్దార్ పటేల్ జాతీయ ఐక్యతా అవార్డుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన సంక్షేమశాఖ ముఖ్య కార్య నిర్వ హణాధికారి పి. శ్రీమన్నారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. జాతీయ ఐక్యతా దినోత్సవం సందర్భంగా అక్టోబర్ 31న ఈ అవార్డు ప్రదానం చేయనున్నారు. జాతీయ స్థాయిలో జాతీయ ఐక్యత మరియు సమగ్రతపై అత్యుత్తమ సేవ చేసిన వ్యక్తులు మరియు సంస్థలకు సర్దార్ పటేల్ జాతీయ ఐక్యతా అవార్డు ప్రదానం చేస్తారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు మరియు సంస్థలు జాతీయ ఐక్యత మరియు సమగ్రతపై వారు చేసిన విశేష కషిని తెలియచేయుచూ మరియు వారి సేవలకు గుర్తింపుగా సర్దార్ పటేల్ జాతీయ ఐక్యత అవార్డు కోసం తమ వివరాలను అధికారిక వెబ్ సైట్ లో ఈనెల 9 లోపు నమోదు చేసుకోవాలన్నారు. దరఖాస్తును మరియు ఇతర వివరాలను ముఖ్య కార్యనిర్వహణాధికారి, స్టెప్ మరియు జిల్లా యువజన సంక్షేమశాఖ, ఒంగోలు వారి కార్యాలయంలో ఈనె 9లోపు మూడు కాపీలు అందజేయాలన్నారు. ఇతర వివరాలను కార్యాలయంలో పనివేళలలో స్వయంగా కానీ లేదా ఫోన్ నెంబర్ 91828 91095 ద్వారా తెలుసుకొనవచ్చునని పేర్కొన్నారు.

విద్యుత్ భద్రతా వారోత్సవాల ర్యాలీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండలో బుధవారం విద్యుత్ భద్రతా వారోత్సవాల ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ ర్యాలీలో శింగరాయకొండ సబ్ డివిజన్ పరిధిలోని జరుగుమల్లి, కొండపి, శింగరాయకొండ, ఉలవపాడుకి చెందిన విద్యుత్ అధికారులు, సిబ్బంది పాలొగొన్నారు. ఈ సందర్భంగా ఎడిఇ యుగంధర్ మాట్లాడుతూ నివాస సముదాయాల్లో విద్యుత్ ప్రమాదాలు చోటు చేసుకోకుండా జాతీయ విద్యుత్ నిబంధనలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నుంచి నివారణ పొందాలని సూచించారు. ఇటీవల కాలంతో మనిషికి జీవితం కూడా ముఖ్యమని ప్రతి ఒక్కరూ గుర్తెరిగి సురక్షిత విధానాలను పాటిస్తూ విద్యుత్ ప్రమాదాలకు తావు విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలనారు. ముగింపును పురస్కరించుకుని ముగింపు ర్యాలీ నిర్వహించారు. ఎడి కార్యాలయం నుంచి కందుకూరు రోడ్డు, బొమ్మాల కూడలి, పోలీసుస్టేషన్, ఆర్‌టిసి బస్టాండ్ వరకు విద్యుత్ ఉద్యోగులు ప్రజలకు విద్యుత్ ప్రమాదాల గురించి రక్షణ చర్యల గురించి అవగాహన కల్పించారు. ర్యాలీలో ఎఇలు సాంబశివరావు, పి.శ్రీనివాసరావు, హరీష్, శింగరాయకొండ, జెఎ ఒ.వేణుగోపాల్, దేశంశెట్టి మనోహర్, విద్యుత్ ఉద్యోగులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఎక్సైజ్, ప్రొహిబిషన్ కమిషనర్ నిశాంత్‌కుమార్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

మాట్లాడుతున్న ఎక్సైజ్ కమిషనర్

ఎక్సైజ్ , ఎన్‌డిపిఎస్ చట్టాలపై సబ్ ఇన్‌స్పెక్టర్లు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని, భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడతాయని రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ కమిషనర్ నిశాంత్ కుమార్ సూచించారు. ఒంగోలు పోలీస్ ట్రైనింగ్ కాలేజ్‌లో ఎక్సైజ్, ప్రొహిబిషన్ సబ్ ఇన్‌స్పెక్టర్లకు నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను రాష్ట్ర ఎక్సైజ్, ప్రొహిబిషన్ కమిషనర్ నిశాంత్ కుమార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ బుధవారం పర్యవేక్షించారు. శిక్షణ పొందుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఎక్సైజ్, ఎన్‌డిపిఎస్ చట్టాల మేరకు నిందితులను అరెస్టు చేయాలన్నారు. ముఖ్యంగా మహిళల అరెస్టు, చెక్ పోస్టు నిర్వహణ సమయంలో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అనంతరం శిక్షణ పొందుతున్న సబ్ ఇన్‌స్పెక్టర్ల ఔట్ డోర్ డ్రిల్ శిక్షణను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, ప్రొహిబిషన్ డిప్యూటీ డైరెక్టర్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం, ఎక్సైజ్, ప్రొహిబిషన్ సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఖైదీలతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ఇబ్రహీం షరీఫ్

కుటుంబానికి దూరం ఉండటం దురదృష్టకరం

సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

క్షణికావేశంలో తప్పులు చేసి కుటుంబానికి దూరంగా, సమాజానికి భారంగా ఉండటం దురదష్టకరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు. స్థానిక జిల్లా జైలును మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు, వంటశాల, స్టోర్ రూమ్ ని పరిశీలించి మరింత మెరుగైన వసతుల కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఖైదీలతో సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ న్యాయవాదిని నియమించుకునే స్థోమత లేని ఖైదీలకు ఉచితంగా లీగల్ ఎయిడ్, డిఫెన్స్ సిస్టం ద్వారా ఉచిత న్యాయ సహాయం అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జైలు పర్యవేక్షణ అధికారి పి.వరుణ రెడ్డి, వైద్యులు బ్రహ్మతేజ, చీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి.రవిశంకర్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వీరరాఘవులు, జైలర్ యలమందయ్య పాల్గొన్నారు.

ఆర్ఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వరహాలు చౌదరి

పొగాకు బోర్డు ఆర్ఎంగా రామారావు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పొగాకు బోర్డు ఒంగోలు రీజనల్ మేనేజర్‌గా శీలం రామారావు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకూ ఆయన గుంటూరులోని పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయంలో విజిలెన్స్ విభాగంలో ఒఎస్‌ఒగా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. గతంలో ఒంగోలు ఆర్‌ఎంగా పనిచేస్తున్న లక్ష్మణరావు సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. కొత్తగా భాధ్యతలు చేపట్టిన ఆర్‌ఎంను కమిటీ ఆఫ్ ఫార్మర్స్ ఫర్ ఫర్టిలైజర్స్ సదరన్ రీజియన్ చైర్మన్ నారిపెద్ది వరహాలు చౌదరి, బోర్డు సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఎకెయు విసిని కలిసిన ప్రొఫెసర్ శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ : విక్రమ సింహపురి యూనివర్సిటీకి రెగ్యులర్ ఉపకులపతిగా ప్రకాశం జిల్లా కొమరోలుకు ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఇటీవల నియ మితులయ్యారు. అందులో భాగంగా ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్.మూర్తిని బుధవారం మర్యాద పూర్వకంగా శ్రీనివాసరావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విక్రమ సింహపురి విసి ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస రావును ఎకెయు విసి ప్రొఫెసర్ మూర్తి ఆధ్వర్యంలో పలు ప్రొఫెసర్లు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎకెయు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్. నిర్మలామణి, సిడిసి డీన్ ప్రొఫెసర్ జి. సోమ శేఖర్,సిఇ డాక్టర్ కెవిఎన్.రాజు, సోషల్ వర్క్ డిపార్టుమెంట్ హెడ్ డాక్టర్ పిల్లి వెంకటరావు,యూజీ విభాగం ఎసిటిఇ డాక్టర్ నక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే మద్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా : లైసెన్స్ ఉన్న దుకాణాల నుంచే మద్యం కొనుగోలు చేయాలని జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారి వెంకటేశ్వర్లు కోరారు. లైసెన్స్ లేని వ్యక్తుల నుంచి మద్యం కొనుగోలు చేయడం ప్రమాదకరమన్నారు. లైసెన్స్ లేని వారు అమ్మే మద్యం నకిలీది కావచ్చునన్నారు.వివాహాలు, పార్టీలు,ఇతర సామూహిక వేడుకల సందర్భాల్లో మద్యంను తగ్గింపు ధరపై సరఫరా చేస్తామని ఎవరైనా చెబితే వారి మాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. . అలాంటి అనుమానిత వ్యక్తుల వివరాలు ఎక్సైజ్ శాఖ టోల్‌ప్రీ నెంబరు 14405 లేదా జిల్లా ఎక్సైజ్ అధికారి నెంబరు 9849990288కు సమాచారం అందించాలన్నారు.

స్త్రీనిధి బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-వెలిగండ్ల

వెలిగండ్ల మండల సమాఖ్యలో విఓఎల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమేవేశానికి స్త్రీనిధి డిజియం కె.ఉమామహేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ మండలంలో బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. చెల్లించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అందరికీ నోటీసులు ఇవ్వాలన్నారు. వచ్చే నెల నుంచి ప్రభుత్వం సంఘ సభ్యులు పిల్లలకు విద్య రుణాలు ఒక సభ్యురాలకు 1లక్ష చొప్పున ఇస్తారన్నారు. ఈ సమావేశంలో స్త్రీనిధి మేనేజర్, ఏపీ జీవరత్నం వీవోఏలు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీ సీటు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి - బట్టిప్రోలు

మండలంలోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ఈ ఏడాది 9 మంది విద్యార్థులకు ట్రిపుల్ ఐటి సీట్లు సాధించటం పట్ల ఎంపిపి డివి లలిత కుమారి పాఠశాల్లో విద్యార్థులను కలిసి బుధవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఏడాది జిల్లాలో 43 ట్రిపుల్ ఐటీ సీట్లు లభించగా వాటిలో భట్టిప్రోలు మండలం నుండే 18 సీట్లు సాధించడం గర్వకారణం అన్నారు. వీటిలో ఐలవరం తోపాటు పెసర్లంక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెదపులివర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి మొత్తం 18 సీట్లు సాధించినట్లు తెలిపారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులకు ఆమె శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి టి ఉదయ్ భాస్కరి, ఎంఈఓ నీలం దేవరాజ్, హెచ్‌ఎం మాచర్ల మోహనరావు, ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ సభ్యులు ఉన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న ఎంపీపీ లలిత కుమారి

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

సీజనల్ వ్యాధులపట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని ఎంపిపి డివి లలితకుమారి సూచించారు. మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో నూతనంగా విధులు చేపట్టిన వైద్యులు వైద్య చికిత్సలతో పాటు శానిటేషన్‌పై దృష్టి సారించాలని సూచించారు. వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఇరువురు వైద్యులు, భట్టిప్రోలు ప్రాథమిక వైద్యశాలకు ఒక వైద్యాధికారిణి నూతనంగా బాధ్యతలు చేపట్టారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వైద్యులు మర్యాద పూర్వకంగా ఆమెను కలిశారు. ఎంపిడిఓ ఎస్ వెంకటరమణ మాట్లాడుతూ రహదారుల వెంట చెత్తా, చెదారం పేరుకు పోతుందని, దానిని పారిశుద్ధ్య కార్మికులతో తొలగించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. ఎంఇఓ నీలం దేవరాజు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ అబ్రహం లింకన్, డాక్టర్ పవన్ చైతన్య, నాయకులు మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రాప్ అవుట్ విద్యార్థులతో ఎంఇఓ దేవరాజ్

డ్రాప్ అవుట్ విద్యార్థుల గుర్తింపు

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు చేపట్టిన ఎన్రోల్మెంట్ సర్వేలో ఆరు గురు బడి ఈడు పిల్లలను గుర్తించినట్లు ఎంఈఓ నీలం దేవరాజ్ తెలిపారు. మండలంలోని వెల్లటూరు ఎస్టీ కాలనీ (జగనన్న)లో బుధవారం సిఆర్‌ఎంటిఎస్‌లతో కలిసి బుధవారం సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు కర్ర అరుణ్ కుమారి, సిఆర్‌ఎంటిఎస్‌లు శ్రీలక్ష్మి, రాజ్యలక్ష్మి, సలోమి, కృష్ణారావు, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వి సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ఏడాదిలో అభివృద్ధి చేశాం : ఆనందబాబు

కరపత్రాలు అందజేస్తున్న ఆనందబాబు

ప్రజాశక్తి - అమృతలూరు

ఏడాది పాలనలో చేయదగిన అభివృద్ధి చేసి చూపించామని, ఇంకా మిగిలి ఉన్న అభివృద్ధి, పరిష్కారం కాని సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని శాసన సభ్యులు నక్క ఆనందబాబు కోరారు. అమర్తలూరులో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో జరిగిన టిడిపి కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇంటింటికి తిరిగి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి కరపత్రాలను అందజేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీని ఇచ్చారు. ప్రచార కార్యక్రమాన్ని మై టిడిపి ఆప్ ద్వారా అప్డేట్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని గ్రామ, గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలు, నాయకులపై ఉందన్నారు. గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులు ప్రజలకు తెలియజేసి, ఇంకా మిగిలి ఉన్న సమస్యలను నోట్ చేసుకొని తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి భాను గంగాధర్ పాల్గొన్నారు.

నిజాంపట్నం : రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ నేత అనగాని శివప్రసాద్ ఆదేశాల మేరకు నిజాంపట్నం పంచాయతీ క్రోసూరివారిపాలెం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమాన్ని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య బుధవారం ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఇప్పటి వరకు అమలు చేసిన సంక్షేమ పథకాలు, ఇంకా అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాదర్ బాబు, టిడిపి నాయకులు లంకె మీరయ్య, నాయుడు గోపి, పచ్చపట్ల గంగరాజు, యేమినేడి కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

బాపట్ల : కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తైన సందర్భంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంతో ఇంటింటికీ వెళ్లి ఏడాది కాలంలో అమలు చేసిన సంక్షేమం, చేసిన అభివృద్ధి వివరిస్తున్నట్లు శాసన సభ్యులు నరేంద్ర వర్మ అన్నారు. పట్టణంలోని తొమ్మిదో వార్డులో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగులో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ప్రకటించిన ప్రతి హామీని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర బాబు, బాపట్ల ఎఎంసి చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సామిరెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ధార అశోక్, కొల్లూరి వెంకట్రావు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న నిజాంపట్నం జెడ్‌పిటిసి సుబ్బయ్య

ఇంటింటి ప్రచారంలో బాపట్ల ఎంఎల్‌ఎ నరేంద్ర వర్మ

కౌలు రైతు గుర్తింపు కార్డులు తీసుకోవాలి

కౌలు కార్డులు అందజేస్తున్న రేపల్లె ఎఒ రమేష్‌బాబు

ప్రజాశక్తి - రేపల్లె

మండలంలోని చాట్రగడ్డ, కామరాజుగడ్డ రైతు సేవ కేంద్రాల పరిధిలో వ్యవసాయ అధికారి ఎం మహేష్ బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతులు త్వరితగతిన కౌలు కార్డులు విఆర్ఓ, విఎఎ ద్వారా రెవెన్యూ డిపార్ట్మెంట్ నుండి సిసిఆర్సి కార్డులు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఓ నవీన్ సుమంత్ పాల్గొన్నారు.

కారంచేడు : మండలంలో అర్హులైన కౌలు రైతులందరూ తప్పనిసరిగా గుర్తింపు కార్డులు తీసుకోవాలని వ్యవసాయ అధికారి ఎం నాగరాజు చెప్పారు. మండలంలోని స్వర్ణపాలెం గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆత్మ ఎటిఎం ఎం హారిక, విఎఎలు పాల్గొన్నారు.

నిజాంపట్నం : మండలంలోని ప్రజ్ఞం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎఒ చుక్కా విజయ రాజు బుధవారం నిర్వహించారు. ప్రతి ఒక్క రైతు పంటల బీమా నమోదు చేసుకోవడం వలన పంట నష్టం వచ్చినప్పుడు భీమా పథకం వారికి ఉపయోగ పడుతుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రజ్ఞం గ్రామం టీడీపీ నాయకులు పుప్పాల నాగేశ్వరరావు, ఎఇఒలు ఎన్ జాన్ బి, కె వర ప్రసాద్, విఎఎలు పాల్గొన్నారు.

కర్లపాలెం : రైతులు ఏ పంటైనా వేసే ముందు విత్తన శుద్ధి చేసుకోవాలని, తద్వారా తెగుళ్లను నివారించవచ్చని ఎఒ సుమంత్ కుమార్ అన్నారు. మండలంలోని పేరలి, సమ్మెటవారిపాలెం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఇఒ భాగ్యలక్ష్మి, విఎఎ షబీనా, తిరుమలేశ్ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని అనంతవరం, సూవరపుపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ కుమారి మాట్లాడుతూ రైతులకు సూచనలు చేశారు. ఈ సంవత్సరం పొగాకు సాగు చెయ్యకుండా ప్రత్యామ్నయంగా ప్రత్తి, పప్పు ధాన్యపు పంటలు, మొక్కజొన్న సాగు చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ఎఇఒ మధుప్రియ, సూరవరపుపల్లి గ్రామ నాయకులు కోయి సతీష్, రైతులు మందలపు వీరవసంతారావు, గొట్టిపాటి శ్రీను, ఎం శ్రీనివాసరావు, వినయ్, అనంతవరం గ్రామ రైతులు గుదే తారక రామారావు, వంశీ పాల్గొన్నారు.

అద్దంకి : పొగాకుకు ప్రత్యామ్నాయంగా అపరాలు సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని గోపాలపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అపరాల సాగుకు ప్రభుత్వం ఉచితంగా కందులు, మినుములు సరఫరా చేస్తున్నదని తెలిపారు. ఉద్యాన శాఖ అధికారిణి దీప్తి మాట్లాడుతూ ఉద్యాన శాఖ బిందు, తుంపర సేద్య పరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కోటేశ్వరరావు, రేణుక, యర్రా రాఘవయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అద్దంకి ఉద్యాన అధికారిణి దీప్తి

హోమియోపై అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

దీర్ఘకాలిక వ్యాధులకు హోమియో వైద్యం

ప్రజాశక్తి - పర్చూరు

దీర్ఘ కాలిక వ్యాధులకు హెూమియోపతి వైద్య విధానం మంచిగా ఉంటుందని ఉప్పుటూరు హెూమియోపతి డాక్టర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. గ్రామస్తులకు హెూమియో వైద్య విధానం గురించి, హెూమియోపతిలో అందించే ప్రభుత్వ సేవలను గురించి బుధవారం ఆయన అవగాహన కల్పించారు. గ్రామ సచివాలయంలో హెూమియో వైద్య విధానాన్ని కనిపెట్టిన జర్మనీ ఆంగ్ల వైద్యుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ 182వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూమియో వైద్య విధానాన్ని కనుగొన్న వైద్యుడు డాక్టర్ శామ్యూల్ హనుమాన్ మొదట్లో ఒక ఆంగ్ల వైద్యుడని, కానీ అప్పట్లో ఉన్న ఇంగ్లీషు వైద్య విధానాల (లీచింగ్, కప్పింగ్, వెని సెక్షన్స్ వంటి) దుష్ప్రభావాల వల్ల విసుకుచెంది హెూమియో వైద్య విధానాన్ని కనుగొన్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రహదారులను పరిశలిస్తున్న ఎంపిడిఒ అద్దురి శ్రీనివాసరావు

మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్ నిర్మాణానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి - కర్లపాలెం

మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్ నిర్మాణం వల్ల ఖర్చు తక్కువ, వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుందని డ్వామా పిడి ఎవి విజయలక్ష్మి అన్నారు. మండలంలోని నల్లమోతువారి పాలెం ఎస్టీ కాలనిలో పైలట్ ప్రాజెక్టు కింద మ్యాజిక్ డ్రైన్ సోకేజ్ ఛానల్‌ను నిర్మించేందుకు రహదారులను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అద్దురి శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో వర్షపు నీరు బయటకు పోయేందుకు 150 మీటర్ల మేర మ్యాజిక్ పైలెట్ ప్రాజెక్టు కింద డ్రైన్ నిర్మాణంకు పరిశీలించామని అన్నారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ పి సతీష్, ఎపిఓ శ్యాం, స్థానిక నాయకులు మాడా శ్రీనివాసరావు, మునిపల్లి చిన్న, గరిగంటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ సాంబశివరావు

పందుల నివారణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలో పందులు తిరగరాదని, పట్టణానికి దూరంగా పందుల పెంపకం చేసుకోలని మున్సిపల్ కమిషనర్ కె సాంబశివరావు సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పందుల యజమానులతో బుధవారం సమావేశం నిర్వహించారు. పట్టణంలో పందుల సంచారంపై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. పందులను వారంలోపల పట్టణానికి దూరంగా పెంపకం దారులు తరలించుకోవాలని తెలిపారు. లేనియెడల కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రస్తుత వర్షా కాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పందులను ఇళ్ల మధ్య పెంచకుండా, జనవాసాల మధ్య తిరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత పందుల యజమానులపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఐ ఎస్ రాజశేఖర్, శానిటరి ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
గురువారం 3 జులై 2025

వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - పంగులూరు

ఇ సురేష్ (ఫైల్)

అప్పుల పాలైన ఒక వ్యక్తి గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మండలంలోని రామకూరుకు చెందిన గొర్రెల కాపరి ఎర్రిబోయిన సురేష్ (36) ఆర్థిక ఇబ్బందులతో కొద్దిరోజుల క్రితం గ్రామంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు అతనిని చిలకలూరిపేటలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కాటూరి వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ సురేష్ మంగళవారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బుధవారం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతి చెందిన సురేష్‌కు భార్య తిరుపతమ్మ, కుమార్తెలు విద్య, జాహ్నవి, కుమారుడు హరీష్ ఉన్నారు.

పలకలు పంపిణీ చేస్తున్న పట్టబద్రుల సంఘం సభ్యులు

విద్యాభివృద్ధికి సహకారం

ప్రజాశక్తి - వేటపాలెం

పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఐటిఐ కాలనీ నందు ప్రాథమిక పాఠశాల్లో చదువుతున్న 67 మంది విద్యార్థులకు పలకలు, నోట్ పుస్తకాలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని చెప్పారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనుల అభివృద్ధి నిమిత్తం తమ సంఘం ప్రత్యేకంగా దృష్టి పెట్టి పర్యవేక్షణ చేస్తుందని అన్నారు. పాఠశాల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదివేందుకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ బట్ట మోహనరావు, ఫౌండర్ మెంబర్ శరత్ బాబు, శేఖర్ బాబు, హెచ్‌ఎం పద్మావతి, ఉపాధ్యాయ బృందం అరుణా దేవి, మార్గరేట్, ప్రమీల, నాగ మల్లికా పాల్గొన్నారు.

వరి వెద సాగును పరిశీలిస్తున్న ఎఒ హేమంత్ భరత్

వెద పద్ధతిన వరి సాగు చేయాలి

ప్రజాశక్తి - అమృతలూరు

వెద పద్ధతిలో వరి సాగు చేసుకోవాలని వ్యవసాయాధికారి ఎం హేమంత్ భరత్ రైతులకు సూచించారు. తురుమెళ్ళ, మోపర్రు పంచాయతీ కార్యాలయంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెద సాగు చేపట్టడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. పచ్చి రొట్ట పైర్లయిన జనుము, జిలుగు, పిల్లి పెసర కలియదున్ని అందులో సూపర్ పాస్ఫేట్ ఎకరాకు రెండు కట్టలు వేసుకుంటే చాలా ఉపయోగంగా ఉంటాయని చెప్పారు. కౌలు రైతులు అందరూ త్వరితగతిన కౌలు రైతులు గుర్తింపు కార్డులు తీసుకోవాలని తెలిపారు. తురుమెళ్ళలో వ్యవసాయ శాఖ సబ్సిడిపై వరి విత్తనాలు రైతులకు పంపిణీ చేశారు. బిపిటి 5204 ఒక కేజీ రు.38, ఎంటియు 1224 ఒక కేజీ రు.37ల చొప్పున అందించ నున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు గ్రామ రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ బి మణికంఠ, వివిఎలు బి భాస్కర్, కె శ్రీనివాస్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలన

ప్రజాశక్తి - రేపల్లె

మాట్లాడుతున్న రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా సుపరిపాలనలో తొలి అడుగు పడిందని రెవెన్యూ మంత్రి అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని కారుమూరు, పట్టణంలోని 1వ వార్డులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో మహిళలు, విద్యార్థులు బారులు తీరి అనగానికి ఘన స్వాగతం పలికారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్య ప్రసాద్ మాట్లాడుతూ 'సూపర్ సిక్స్' పథకాల అమలకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈపాటికే ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్లను రూ.4వేలకు పెంచి లబ్ధిదారుల ఇంటివద్దనే అందజేస్తు న్నామని అన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా నగదు జమ చేశామని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. మత్స్యకార భరోసా రూ.20 వేలు మత్స్యకారుల ఖాతాల్లో జమ చేశామన్నారు. కార్యక్రమంలో గూడపాటి శ్రీనివాసరావు, మురళీధర్ రావు, అనగాని శివప్రసాద్, సర్పంచ్ గుడి రమాదేవి, అంకసుబరావు, తేజ, అజయ్ పాల్గొన్నారు.

రహదారిపై పేడ దిబ్బలతో ఇక్కట్లు..

ప్రజాశక్తి - వేమూరు

పశువుల పేడతో నిండిపోయిన రహదారి

పది మందికి బాటగా రాకపోకలు కొనసాగించే గల్లీని తన స్వార్థంతో ఆక్రమించి పశువుల పేడతో నింపివేసిన వ్యక్తి నుండి ఉమ్మడి రహదారిని రాకపోకలు కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ కొల్లూరు మండలం బొద్దులూరుపాడు గ్రామం యాదవ బజారుకు చెందిన డొక్కు శివ నాగమల్లేశ్వరరావు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గత 80 ఏళ్లుగా ఉమ్మడి గల్లీగా ఉన్న ఈ రహదారిని గ్రామానికి చెందిన కొలుసు కృష్ణ అనే వ్యక్తి పేడతో ఆక్రమించి రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నాడు. 2014లో కొలుసు కృష్ణ తమ ఇంటి ఎదురుగా మూడు సెంట్లు స్థలాన్ని కొనుగోలు చేసి అంచనాలకు మించి ఉమ్మడి గల్లీని ఆక్రమించి అధికా రం చాలా ఇస్తూ పశువులను కట్టివేసి పశువుల మల, మూత్రాలు, చెత్తా, చెదారం రహదారికి అడ్డుగా వేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ విషయంపై తమ తల్లి అతన్ని ప్రశ్నించినందుకు ఆమెను నానా విధాలుగా దుర్భాషలాడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. ఈ విషయంపై కొల్లూరు పోలీసు స్టేషన్‌లో, తహశీల్దారు కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకున్న దాఖ లాలు లేవని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఇలాంటి వేధిం పుల కారణంగా వృద్ధులైన తమ తల్లి, దండ్రులు మాన సిక ఆరోగ్య సమస్యలకు గురయ్యారని తెలిపారు. కొలు సు కృష్ణకు ఇప్పటికే మరో రహదారి ఉన్నప్పటికీ ఉమ్మడి గల్లీని ఆక్రమించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకున పరిశీలించి రహదారిని ఆక్రమించిన కృష్ణ నుండి విముక్తి కలిగించి న్యాయం చేయాలని కోరారు.

కమ్యూనిస్టుల పోరాటంతోనే కార్మిక చట్టాల అమలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

సిపిఐ మహాసభలో మాట్లాడుతున్న సిహెచ్ కోటేశ్వరరావు

కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా అనేక సౌకర్యవంతమైన కార్మిక చట్టాలు అమలులోకి వచ్చాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ కోటేశ్వరావు తెలిపారు. మండలంలోని పుట్టావారిపాలెంలో గుర్రం కొండలు ఆవరణలో తుమ్మల పూర్ణచంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన సిపిఐ అద్దంకి నియోజకవర్గ 6వ మహాసభలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కరెంటు చార్జీల పెరుగుదలకు వ్యతిరేకంగా పోరాటం చేసి స్మార్ట్ మీటర్లను పగల కొట్టండని పిలుపునిచ్చి నేడు అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యుత్ విధానాలను అవలంబిస్తూ ప్రజలపై మోయలేని కరెంటు భారాలు మోపిందని అన్నారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ, కెఎల్‌డి ప్రసాద్, అద్దంకి నాగేశ్వరరావు, ఖాదర్ బాషా, ఏసోబు, మేకల వెంకాయమ్మ, మాదాల ఎలమందయ్య, వల్లెపు నరసింహులు, గుంజి నారాయణ పాల్గొన్నారు.

'తల్లికి వందనం'పై విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - పర్చూరు

విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్న ఎంఈఓ

'తల్లికి వందనం' పథకంపై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాస రచన, కథలు చెప్పడం, పాటలు, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలను స్థానిక వైఆర్ హైస్కూల్లో బుధవారం నిర్వహించారు. వివిధ పాఠశాల చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొన్నారని ఎంఈఓ పి వెంకట రామయ్య తెలిపారు. పోటీల్లో మొదటి రెండు స్థానాలు పొందిన విద్యార్థుల వివరాలు తెలిపారు. కథలు చెప్పడంలో బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన జ్ఞానేశ్వరి, పర్చూరు జడ్పీ స్కూల్‌కు చెందిన ఎస్‌కె సన 2వ స్థానం, పాటల పోటీల్లో పర్చూరు జడ్పీ స్కూల్ విద్యార్థి రాజేంద్ర, బాలికల పాఠశాల విద్యార్థిని వర్షిత వరుసగా ఒకటి, రెండు స్థానాలు, వక్తృత్వం పోటీల్లో పర్చూరు జడ్పీ స్కూల్ సాధికా, శాతవాహన పాఠశాల విద్యార్థిని ఎస్‌కె సమీరా మొదటి, ద్వితీయ స్థానాలు పొందారు తెలిపారు. వ్యాస రచనలో శాతవాహన స్కూల్ విద్యార్థి లోకేష్‌రెడ్డి, వైఆర్ హై స్కూల్ విద్యార్థిని ఎస్‌కె కరిష్మా, డ్రాయింగ్ పోటీల్లో బాలికల పాఠశాల విద్యార్థిని మహిమ కుమారి, ఎబి పాలెం జడ్పీ స్కూల్ విద్యార్థి రవిచంద్ర ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ సత్యనారాయణ, వైఆర్ స్కూల్ హెచ్‌ఎం రాజశేఖర్, ఉపాధ్యాయుడు నాగిరెడ్డి పాల్గొన్నారు.

మాజీ సిఎం వైఎస్ జగన్‌ను కలిసిన ప్రసాదరెడ్డి

జగన్‌ను కలిసిన ప్రసాదరెడ్డి

ప్రజాశక్తి - చీరాల

వైసిపి అధినేత, మాజీ సిఎం వైఎస్ జగన్‌ను వైసిపి యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కోడూరు ప్రసాదరెడ్డి కలిశారు. వైసిపి ఆవిర్భావం, వైఎస్ జగన్ గతంలో చేపట్టిన ఓదార్పు యాత్ర నుండి తాను వైసిపి కోసం పనిచేస్తున్నట్లు, తనకు యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్ష పదవి ఇవ్వడంపట్ల వైఎస్ జగన్‌కు కృతజ్ఞత చెప్పడంతో స్పందించిన జగన్ కష్టపడి పనిచేయాలని, పనిచేసే కార్యకర్తలను గుర్తుపెట్టుకుంటానని, అండగా ఉంటానని జగన్ అభినందించారు.

విస్తృతంగా ప్రచారం చేయండి

ప్రజాశక్తి - బాపట్ల

రాజశేఖర్ బాబు

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో ప్రచారం చేయాలని టిడిపి జిల్లా అధ్యక్షులు, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు కోరారు. విలేకరులతో ఆయన బుధవారం మాట్లాడారు. జిల్లాలో అన్ని గ్రామాలు, పట్టణాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరించాలని అన్నారు.

నేడు క్యూ ఆర్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - వేమూరు

అశోక్ బాబు

'మీ భవిష్యత్తుకు నాది గ్యారెంటీ' అని చంద్రబాబు అబద్ధపు హామీలతో సూపర్ సిక్స్ మేనిఫెస్టోతో రాష్ట్ర ప్రజలను నమ్మించి మోసం చేశారని వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండానే 'సూపర్ సిక్స్' అమలు చేశామని చెప్పటం విడ్డూరంగా ఉందని అన్నారు. అమలు చేయలేదని ఎవరైనా అంటే వాళ్ళ నాలుక మందం అనడం చంద్రబాబు అహంకారానికి నిదర్శనమని అన్నారు. ఈ మేరకు 'చంద్రబాబు మేనిఫెస్టో గుర్తుకు తెస్తూ' క్యూఆర్ కోడ్ పోస్టర్ ఆవిష్కరణ గురువారం భట్టిప్రోలులోని అద్దేపల్లి షాదీ ఖానా సమావేశ మందిరంలో చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగర్జున, పార్లమెంటరీ పరిశీలకులు తూమాటి మాధవరావు, వైసిపి రేపల్లె ఇన్‌ఛార్జి ఈవూరి గణేష్ పాల్గొననున్నారని చెప్పారు.

శ్మశాన వాటికల అభివృద్ధి

ప్రజాశక్తి - సంతమాగులూరు

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లోని హిందు స్మశాన వాటికలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ఎపిఒ ఎం బాలకృష్ణ నాయక్ తెలిపారు. పంచాయతీ నుండి తీర్మానం చేసి ఎంపిడిఒకు గాని, ఎపిఒకు గాని అందజేయాలని అన్నారు. ఈ విషయాన్ని ఆయా గ్రామాల నాయకులు, ప్రజా ప్రతినిధులు సహకరించి గ్రామ, మండల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని రామకూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని భగవాన్ రాజుపాలెం ఫీడర్‌కు సంబంధించి గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఈ గోరంట్ల అనిల్ కుమార్ బుధవారం తెలిపారు. విద్యుత్ మరమ్మత్తు పనుల్లో భాగంగా గురువారం ఉదయం 11 నుండి సాయంత్రం 3గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

'సూర్య ఘర్'పై అవగాహన కల్పించాలి : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

సూర్య ఘర్ పథకం నమోదు పెంచాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. సూర్యఘర్ పథకం, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై మండల స్థాయి అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా విస్తతంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజలందరికీ సూర్య ఘర్ పథకం కింద సౌర విద్యుత్ అందించడానికి ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. లబ్ధిదారుల ఎంపిక, దరఖాస్తుల నమోదు, రుణ సదుపాయం, యూనిట్ గ్రౌండింగ్ పై సెర్ఫ్, మెప్మా సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. చుండూరు, చీరాల, చినగంజాం మండలాల్లో సూర్య ఘర్ పథకం అమలులో పురోగతి సాధించడంపై కలెక్టర్ అభినందించారు. కొరిశపాడు, యద్దనపూడి మండలాలలో పురోగతి తక్కువగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. యూనిట్లు వేగంగా గ్రౌండింగ్ అయ్యేలా ఎంపిడిఒలు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రహదారుల వెంబడి చెత్తలేకుండా చూడాలి

రహదారుల వెంబడిచెత్త లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. చెత్తను ఇష్టం వచ్చినట్లు డంపు చేస్తే వారిపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చెత్తను కాల్చడం, రహదారుల వెంట చెత్తను డంప్ చేయడం సరైంది కాదన్నారు. నిబంధనల ప్రకారం చెత్త సంపద కేంద్రాలను సమర్థంగా నిర్వహించాలన్నారు. ప్రజల నుంచి అభిప్రాయాల సేకరణపై రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించిందన్నారు. వీటిని పరిగణనలోకి తీసుకుని, నిబంధనల ప్రకారం చెత్తను తొలగిస్తూ పర్యావరణ పరిరక్షణకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పీడీ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ అధికారులు, ఎంపిడిఒలు, ఇఒపిఆర్‌డిలు, సెర్ఫ్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు

స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్ధన్‌రావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

గత 5 ఏళ్లలో జరిగిన విధ్వంసం, ఆర్థిక లోటును పూడ్చుకుంటూ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పేర్కొన్నారు. ఒంగోలు 5వ డివిజన్ గోపాల్ నగర్ 4వ లైన్ వద్ద సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దామచర్ల బుధవారం ప్రారంభించారు. తొలుత తిరుపతమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే దామచర్ల ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని యాప్ లో నమోదు చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ ఏడాది పాలనలో డివిజన్‌లో సిసి రోడ్లు, మరుగు నీటి కాలువలను అభివృద్ధి చేశామన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం , రైతులకు త్వరలో అన్నదాత సుభీభవ పథకం మొదటి విడతలో నిధులు వారి ఖాతాలకు జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంగోలు నగర అధ్యక్షుడు బండారు మదన్, ప్రధాన కార్యదర్శి బొడ్డపాటి వెంకట్, కార్పొరేటర్ దాచర్ల వెంకట రమణయ్య, టిడిపి మహిళా నాయకులు గౌసున్నీసా బేగం, కొక్కిలిగడ్డ లక్ష్మి, నగర కమిటీ నాయకులు, క్లస్టర్ కన్వీనర్, కో కన్వీనర్లు, డివిజన్ పరిశీలకులు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

ఏడాది పాలనలో చెరగని ముద్ర

- ప్రజల మనసు చూరగొన్న కలెక్టర్ వెంకట మురళి
- బాపట్ల జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి
- 'పి-4' లో రాష్ట్రం లోనే ప్రథమ స్థానం

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

పర్యాటక రంగంలో బోట్ షికారు కోసం కాలువను పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి గత ఏడాది కాలంగా చేపట్టిన ప్రయత్నాలు ఉత్తమ ఫలితాలనిస్తున్నాయి. గతేడాది జులై 4న బాపట్ల జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి అంకితభావంతో పనిచేస్తూ, అందరికీ అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తనదైన ముద్ర వేశారు. వ్యవసాయం, మత్స్య, పర్యాటక,చేనేత రంగాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించారు. పర్యాటక వనరులను గుర్తించి వాటి అభివద్ధికి ప్రణాళికలు రచించారు. అందుకోసం ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,ప్రజాసంఘాలను సమన్వయం చేసుకుంటూ వివిధ రకాలుగా ప్రణాళికలు రూపొందించారు.కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన తొలినాళ్లలోనే అన్ని ప్రాంతాలలో విస్తతంగా పర్యటించి జిల్లాపై పూర్తి అవగాహన పెంచుకున్నారు. శతాబ్దాల క్రితం విదేశీ వర్తక వాణిజ్య కేంద్రంగా ఉన్న మోటుపల్లి ఓడ రేవును మరింత ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అలనాటి వీరభద్ర స్వామి దేవాల యాన్ని,మ్యూజియం, పర్యాటక కేంద్రం చేయడానికి చర్యలు ప్రారంభించారు.

వరద విపత్తులో ప్రజలకు తోడుగా ..

జిల్లా కలెక్టరుగా వెంకటమురళి బాధ్యతలు చేపట్టిన తొలినాళ్ళలోనే కష్ణానది వరద విపత్తులు సంభవించాయి. నేనున్నానంటూ లంక గ్రామాల ప్రజలకు ధైర్యం కల్పించి ప్రభుత్వ సహాయం అందించడంలో కతకృచ్చులయ్యారు. రాత్రి పగలు తేడా లేకుండా కష్ణానది పరివాహక ప్రాంతంలోని కొల్లూరు ప్రాంతంలో ప్రజల మధ్యనే ఉండి సహాయక చర్యలు అందించారు. వరదలో చిక్కుకున్న 30 వేలమంది నిరాశ్రయులను తన కుటుంబ సభ్యులుగా భావించి అన్ని తానై నిలిచి వారికి సేవలందించారు. వరద విపత్తుతో నీట మునిగిన గ్రామాలకు పడవల ద్వారా తాగునీరు, ఆహార పదార్థాలను ఐదు రోజులు పాటు అందించడంతో పాటు, వరదముంపు తగ్గిన 24 గంటల్లోనే రహదారులు, విద్యుత్ ను పునరుద్ధరించారు. వరద సహాయక చర్యలు అందించడంలో జిల్లా కలెక్టర్ సేవలను రాష్ట్ర ప్రభుత్వం అభినందించింది. ప్రజలకు విశేష సేవలు అందించే రెడ్ క్రాస్ సంస్థ సభ్యత్వ నమోదులోనూ బాపట్ల జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచింది. గవర్నర్ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డు అందుకున్నారు.

చెరువులు, కాల్వల గట్లపై దుర్భర జీవితం సాగిస్తున్న ఎస్టీలకు జీవనాధారం కల్పించారు. వారి జీవన స్థితిగతులను గుర్తించిన కలెక్టర్ డిసెంబర్ నెలలో సర్వేకు ఆదేశాలిచ్చారు. 48,700 ఎస్టీలను సర్వే చేయగా 1,900 మందికి ఆధార్ కార్డులు లేనట్లుగా గుర్తించారు. వారి వద్ద ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు లేకపోవడంతో ఆర్డీవోలు పంచనామా నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక డ్రైవ్ తో జనన, చిరునామా ధ్రువీకరణ పత్రాలను జారీచేసి తద్వారా ఆధార్ కార్డులు అందించారు.

జిల్లా పర్యాటకంపై కలెక్టర్ ముద్ర ..

బాపట్ల జిల్లాను పర్యాటక రంగంగా అభివద్ధి చేయాలని కలెక్టర్ ప్రత్యేకంగా ప్రణాళికలు రూపొందించారు. స్వర్ణాంధ్ర ప్రదేశ్ లో భాగంగా బాపట్ల తీర ప్రాంతాన్ని పర్యాటక హబ్‌గా మార్చడానికి చర్యలు ప్రారంభించారు. అడవి గ్రామం వద్ద పర్యాటకులు బోట్ షికార్ చేయడానికి వీలుగా తయారుచేసిన ప్రణాళిక త్వరలో రూపుదిద్దుకోనుంది. సూర్యలంక పేరలి కాలువ నుంచి నిజాంపట్నం ఓడరేవు వరకు గత ఏడాది జూలై 14 న ఆయన సాహసోపేతంగా పడవలో ప్రయాణించారు. మడ అడవుల మొక్కల సంరక్షణ, అభివద్ధికి ఆయన చేస్తున్న కషిని ప్రభుత్వం అభినందించింది. వాటి అభివద్ధికి రూపొందించిన ప్రణాళిక అమలుకు అంగీకారం తెలిపింది.

పి-4 లో రాష్ట్రం లోనే ప్రథమస్థానం..

నిరుపేద కుటుంబాలను ఆదుకొనేందుకు రాష్ట్ర ప్రభుత్వం 'పి-4'కు శ్రీకారం చుట్టింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిన్నగంజాం మండలం పెద్దగొల్లపాలెం గ్రామంలో ప్రారంభించారు. జిల్లాలో 62,388 నిరుపేద కుటుంబాలను బంగారు కుటుంబాలుగా నామకరణం చేశారు. ఆ కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునే 3,528 మందిని మార్గదర్శులుగా చేశారు. రాష్ట్రంలోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపారు. చెత్త రహిత జిల్లా లక్ష్యంగా కలెక్టర్ అడుగులు ముందుకు వేస్తున్నారు. రహదారులు వెంట చెత్త కనిపించరాదంటూ అధికారులకు సూచనలు ఇచ్చారు. నెల రోజుల పాటు పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. చెత్త దంప్ చేయటానికి స్థలాల లేని చోట తక్షణమే భూమి కేటాయించాలని రెవిన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పారిశుధ్య రంగంలోనూ కలెక్టర్ కార్మికుల రక్షణ చర్యలు తీసుకున్నారు. వారికి అవసరమైన గ్లౌజులు, మాస్కులు షూలు, కొబ్బరి నూనె, సబ్బులు, చీపుర్లు, పారలు పరికరాలు, పనిముట్లను కలెక్టర్ నిధి నుంచి రూ. 50లక్షలతో కొనుగోలు చేసి అందించారు. స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తూనే గ్రీన్ అంబాసిడర్ల ఆరోగ్య సంరక్షణ బాధ్యతను తీసుకున్నారు. చెత్త నుంచి సంపద సష్టించే విధానంపై ఫోకస్ పెట్టారు.

అర్జీదారులకు కడుపునిండా భోజనం

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నేరుగా కలెక్టర్‌కు సమస్యలు విన్నవించుకోవడానికి జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే అర్జీదారులకు ప్రతి సోమవారం ఉచిత భోజన సదుపాయాన్ని కల్పించారు. కలెక్టరేట్ ఆవరణలోనే ప్రతి సోమవారమూ, నెలలో నాల్గో శుక్రవారం జరిగే ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ కు వచ్చే అర్జీదారులకు కలెక్టర్ ఉచిత భోజనాన్ని అందిస్తున్నారు.

చీరాల కుప్పడం చీరకు జాతీయ గుర్తింపు

చీరాల కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డు లభించేలా కలెక్టర్ విశేషంగా కషి చేశారు. గత జనవరి 9న కేంద్ర బందం సభ్యులు క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా బాపట్ల,చీరాలలో పర్యటించారు. చేనేత వస్త్రాలైన కుప్పడం చీరల ఉత్పత్తులు, అమ్మకాలు, చేనేత కార్మికుల జీవన స్థితి గతులపై కేంద్ర బందానికి నివేదిక అందించడంతోపాటు కలెక్టర్ చక్కగా వివరించారు. దీంతో ఒకే జిల్లా ఒకే ఉత్పత్తి (ఒడిఒపి)కింద కుప్పడం పట్టు చీరలకు జాతీయ అవార్డును కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

వసతిగృహాల్లో మౌలిక సదుపాయాలు

వసతి గహాల విద్యార్థుల కష్టాలు తెలుసుకున్న కలెక్టర్ మానవతా దకృథంతో స్పందించారు. జిల్లాలోని ఎస్సీ,బీసీ ప్రభుత్వ సంక్షేమ హాస్టల్స్ లో మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించారు. పేద విద్యార్థులు ఆరోగ్యంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవడానికి డిస్టిక్ మినరల్ ఫండ్ కేటాయించారు. 68 ఎస్సీ, ఎస్టీ,బీసీ హాస్టల్స్‌తో పాటు రెసిడెన్షియల్ పాఠశాలలోనూ విద్యార్థుల మౌలిక అవసరాల కొరకు రూ. ఒక కోటి 18 లక్షలు నిధులు ఇచ్చారు. హాస్టల్స్ మరమ్మతుల కోసం మరో రూ కోటి 76 లక్షలు నిధులు కేటాయించారు. అనాధ శిశువులకు ఆశ్రయం కల్పించే శిశు గహంను కలెక్టర్ సందర్శించారు. వారి బాగోగులు చూసుకోవాలని సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు.